సంపుటం 12 సంచిక 308

రిజిస్టర్ నం, H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

3-12-1959 హైద్రాబాదు. గురువారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

101071

భూగర్భంలో జలవిద్యుత్ కేంద్రం

తిబిలిసి, డిసెం 2: జార్జియాలో లడ్జనురీ భూగర్భ జలవిద్యుత్ కేంద్రానికి మొదటి టర్బయిన్‌ను ఎసెంబిల్ చేయడం పూర్తయింది. పర్వతంమధ్య సన్ననిలోతయిన సందులోంచి ప్రవహించే లడ్జనురీ నదిమీద యీవిద్యుత్ కేంద్రంనిర్మింన బడుతుంది. ఇక్కడ 76మీటర్ల ఎత్తున ఆనకట్ట నిర్మించ బడుతున్నది. ఇది దేశమంతటిలోకి ఎత్తయిన ఆనకట్ట.

ఈ విద్యుత్ కేంద్రం యొక్క ఇంజన్ గది. కొండగుహల లోపల అమర్చబడింది. దీనికి నీరు గొట్టంద్వారా వెళుతుంది. ఈ విద్యుత్ కేంద్రం యీ సంవత్సరాంతంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఉదారంగా విరాళాలివ్వండి

పతాక దినోత్సవం

(డిసెంబరు 7)

మాజీ సైనికులు వారి కుటుంబాల సంక్షేమానికి సాయపడండి.

క్రమశిక్షణను ఉల్లంఘించినది శ్రీ జె. వి. వర్గమే

మాజీ సోషలిస్టులపై పబ్లిక్ వర్క్సు మంత్రి నిందలు వేయడం శోచనీయమని శ్రీమాధవరెడ్డి

విచారణ జరిపిస్తే నిజం బయటపడుతుందని వివరణ

హైదరాబాద్, డిసెం 2

పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ ని. మాధవరెడ్డి ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు:

"ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికలలో తన అనుయాయుల క్రమశిక్షణోల్లంఘన చర్యలకు మాజీ సోషలిస్టులపై నిందలువేస్తూ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు చేసిన పత్రికా ప్రకటన నా దృష్టికి తేబడింది. ఆయన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఆయన అనవసరంగా కొత్తగా కాంగ్రెసులో చేరినవారిని ఇందులో యిరికించారు.

కాంగ్రెసు రాజకీయాలలోని అనవసరమైన ఉద్రిక్తతకు మేము బాధ్యులము కాదు. వాస్తవమేమంటే శ్రీ జె.వి. నర్సింగరావు సోషలిస్టులు కాంగ్రెసులో చేరిన విషయంలో యింకా రామాయిచుకొనలేకపోయారు. సంస్థను పటిష్ఠం చేయడానికి కొత్తవారిని కాంగ్రెసులో చేర్చాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం తీవ్రంగా ప్రయత్నిస్తున్న సమయంలో ఆయన యీ స్నేహవిరుద్ధవైఖరి అవలంబించడం దురదృష్టకరం.

ఏ కాంగ్రెసు వాదుల మనస్సులలోనూ ఎట్టి భయాలనైనా కలిగించేందుకు మాజీ సోషలిస్టులు ఏమీచేయలేదు. వారు తమకు ఏపదవులూ కావాలని అడక్కపోవడమేగాక, మండలి నుండి రాష్ట్ర స్థాయివరకూ కాంగ్రెసు సంస్థలో ఏపదవికీ పోటీచేయలేదు. మిగిలిన కాంగ్రెసు వాదులతో కలిసిపోయి సంస్థను పటిష్ఠంచేయడానికి నిజాయితీతో వారు కృషిచేస్తున్నారు.

ఆదిలాబాద్‌లోని ఉభయ వర్గాల మధ్య సామరస్య సాధనకు తాను కృషిచేసినట్లు శ్రీ నరసింగరావు పేర్కొన్న విషయం నిజంకాదు.ఆయన ప్రతీదీ తన అనుయాయులకే కావాలని- బలంలేకపోయినా- కోరుతూ వచ్చారు. అలా జరగకుంటే ఆయన అనుయాయులు తమ చేతిలో అధికారాన్ని నిలుపుకోవడానికిగాను మెజార్టీ నిర్ణయాన్ని సహితం వమ్ముచేయడానికి సిద్ధపడ్డారు.

ఆదిలాబాద్ సంఘటనతో మాజీ సోషలిస్టులకు ఎట్టి సంబంధమూలేదు. కాంగ్రెసులో అనవసర వివాదాన్ని ప్రారంభించాలని వారనుకోవడము లేదు కూడా. కాని కాంగ్రెసు సంస్థ ప్రయోజనం దృష్ట్యా క్రమశిక్షణను కఠినంగా అమలుజరపాలనివారు వాంఛిస్తున్నారు.

ఆదిలాబాద్‌లో శ్రీ జె.వి. వర్గమే తీవ్రమయిన క్రమశిక్షణోల్లంఘనకు గడంగినదని చెప్పడంలో సందేహము లేదు. ఆయన బాధ్యతను త్రోసివేయలేరు. మంత్రికి స్వయంగా ఈసంఘటనతో ప్రమేయం ఉందో లేదో ఈవిషయాన్ని దర్యాప్తుచేస్తే ఋజువు అవుతుంది."

మంచిర్యాల పట్టణ యువజన కాంగ్రెసు అభ్యర్థన

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేసి ఓడించినవారందరిని కాంగ్రెసునుండి బహిష్కరించాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల పట్టణ యువజన కాంగ్రెసు కన్వీనర్ ఒక ప్రకటన చేశారు.

ఆదిలాబాదు జిల్లా పరిషత్ ఎన్నికలలో పార్టీ విప్‌ను ధిక్కరించి మ్యూనిస్టులతో చేతులుకలిపి పోటీ చేసిన శ్రీ రంగారావు పల్సికర్‌ను వారి అనుయాయులను కాంగ్రెసు సంస్థనుండి వెంటనే బహిష్కరించాలని తమ చర్యతో మాతృ సంస్థయైన కాంగ్రెసుకు వీరు తీరని కళంకాన్ని ఆపాదించారని ఇది క్షమించరానిది కాబట్టి యువజన కాంగ్రెస్ వారమంతా వారందరిని క్రమశిక్షణ చర్య తీసుకొని బహిష్కరించాలని కోరుచున్నామనీ ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

అభివృద్ధి పథకాల్ని అమలుజరిపే బాధ్యత

ఖమ్మం పరిషత్తును ప్రారంభిస్తూ మంత్రి శ్రీసంజీవయ్య ప్రసంగం

ఖమ్మం, డిసెం 2

రాష్ట్ర కార్మిక, ఆ బ్యాంకు శాఖలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ ఖమ్మం జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం చేశారు.

అధికార వికేంద్రీకరణ పథకంక్రింద నెలకొల్పబడిన జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులకు అభివృద్ధి పథకాల్ని అమలుజరిపే బాధ్యత అప్పగించ బడుతుందన్నారు. ఇప్పుడీ సంస్థలకు ప్రజాభ్యుదయానికై పనిచేసేఅవకాశం లభిస్తుంది.

అధికారులు, అనధికారులు కలసి కట్టుగా పనిచేస్తేనే యీ సంస్థలు తమ బాధ్యతల్ని సమర్థవంతముగా నిర్వహించగలవు.

అంతకుముందు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు మంత్రికి సన్మానపత్రాన్ని సమర్పించారు.

అధికార వికేంద్రీకరణ పథకాన్ని గురించి మరికొందరు పరిషత్తు సభ్యులు ప్రసంగించారు.

గుంటూరు పరిషత్తుకు ప్రారంభోత్సవం

కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న గుంటూరుజిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవము చేస్తూ అధికారాన్ని మార్పిడిచేయడముతో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, సభ్యులపై కొత్త బాధ్యత పడిందన్నారు.

జిల్లా పరిషత్తులోని ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులూ ప్రజాభ్యుదయానికి కలసి పనిచేయాలన్నారు. ఉద్యోగులు బూర్జువా తత్వాన్ని మార్చుకొని నూతన ప్రజాస్వామ్య వ్యవస్థకు తగినట్లుసర్దుబాటు చేసుకోవాలన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, ఎం.ఎల్.ఏ. మంత్రికి స్వాగతము చెప్పారు. కలక్టర్, మరికొందరు పరిషత్తు సభ్యులు అధికార వికేంద్రీకరణను గురించి ప్రసంగించారు.

ద్వితీయ ప్రణాళిక అంతానికి 100 పారిశ్రామిక నగరాలు

పూర్తికాగలవని లోకసభలో మంత్రి శ్రీ షా వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 2

100పారిశ్రామిక ఎస్టేట్‌లపర్వాటు ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి పూర్తికాగలదని పరిశ్రమలమంత్రి శ్రీ మసుభాయిషా నేడు లోకసభలో శ్రీ ఆర్.సి. మజిప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

పూర్తయిన పారిశ్రామిక నగరాలను సంపూర్ణంగా వినియోగించుకోవడం జరుగుతుందని ఆయనన్నారు. వాటిలో చాలా నగరాలను తాను సందర్శించానని చెప్పారు ఇంకా యిలాంటి పారిశ్రామిక నగరాలు కొన్నింటిని నెలకొల్పాలనే డిమాండు ఉందన్నారు.

స్కూటర్ల అధికోత్పత్తికి వీర్పాట్లు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

స్కూటర్ల ఉత్పత్తిని అధికంచేసే ఆశయంతో గత లైసెన్సింగ్ కాలం నుండి యీ పరిశ్రమకు విదేశీమారకం కేటాయింపు అధికంచేయబడిందని పరిశ్రమల మంత్రి శ్రీమనుభాయిషా నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

వెస్పాస్కూటర్ల ఉత్పత్తికి మరో పథకం ఆమోదించబడిందనీ, వచ్చే సంవత్సరం ప్రారంభములో ఉత్పత్తి ప్రారంభమవుతుందనీ అన్నారు ఉత్పత్తికంటె ఎక్కువడిమాండ్ ఉండటమే స్కూటర్లధర పెరగడానికి కారణమన్నారు.

పశ్చిమ ఐరోపాతో వ్యాపారాభివృద్ధి

ప్రభుత్వం తగుపర్వాట్లు చేసినట్లు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 2

పశ్చిమ ఐరోపాదేశాలలోనివ్యాపారులు, సంస్థలతో భారతదేశ వ్యాపారులకు ప్రత్యక్ష సంబంధాల్ని కలిగించడానికి గాను తగు పర్వాట్లు జరిగినవని వాణిజ్య పరిశ్రమలశాఖడిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్ చంద్ర నేడు లోకసభలో అన్నారు.

శ్రీ కె. బి. లాల్ నాయకత్వాన పశ్చిమ ఐరోపాదేశాలకు వెళ్ళిన ప్రతినిధివర్గం నివేదిక యింకా తమ కందలేదని ఉపమంత్రి అన్నారు.

గుంటూరు మున్సిపాల్టీ కొత్త అధ్యక్షుడు

డా॥ ఆర్. వెంకటసుబ్బారావు ఎన్నిక

గుంటూరు, డిసెంబరు 2

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నేడిక్కడ జరిగినప్పుడు డా॥ ఆర్. వెంకటసుబ్బారావు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

ఆయనకు 19 ఓట్లు రాగా ఆయనతో పోటీచేసిన శ్రీ టి. వెంకటరావుకు 15 ఓట్లు వచ్చినవి. (సి.టి.ఐ.)

రు.14.65 కోట్ల సప్లిమెంటరీడిమాండ్లు

లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రతిపాదన: ఎక్కువభాగం పెట్టుబడి ఖర్చుకే

కేరళప్రభుత్వ అదనపు ఖర్చులకు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెం 2

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 14 కోట్ల 65 లక్షల రూపాయల గ్రాంట్లకు సంప్లిమెంటరీ డిమాండ్లను నేడు లోకసభలో ప్రతిపాదించారు.

ఈ మొత్తం అదనపు ఖర్చులో 14.4 కోట్లు పెట్టుబడి ఖర్చులకు ఉద్దేశించ బడింది. అందులో చాల భాగం ఎరువుల దిగుమతికి, ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కమీషన్‌ను చట్టబద్ధంగా నెలకొల్పడానికి జాతీయ సహకార అభివృద్ధి, వేర్-హౌసింగ్ బోర్డు మున్నగు వాటికి వినియోగించబడును.

మంత్రి యీడిమాండ్లను ప్రతిపాదిస్తూ చేసిన ప్రసంగంలో పెట్టుబడి ఖర్చు మొత్తంలో రు. 8.39 కోట్లు అదనపు రిసీట్లకు, సర్దుబాట్లకు వినియోగించ బడును. ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కమీషన్ పరికి రు. 2.70 కోట్లు కేటాయించ బడినవి. గుప్త నిధికి మొత్తం రు. 3.65 కోట్లు మాత్రమే కోరబడింది.

కేరళ ప్రభుత్వం 1959-60 సంవత్సరానికి ఖర్చు చేయడానికి అవకాశమిస్తూ రు. 20,33.00 లక్షల సప్లిమెంటరీ డిమాండ్లను స్వల్ప చర్చ అనంతరం లోకసభ నేడు ఆమోదించినది. అందులో తాత్కాలిక జైళ్లను తెరవడానికి రు. 6,69,000 డిమాండు ఉంది కమ్యూనిస్టు ప్రభుత్వం తనకు వ్యతిరేకంగా సాగిన ప్రజోద్యమ సందర్భంగా ఆజైళ్లనుపర్వాటుచేసింది.

ప్రధానికి భోపాల్ నవాబు లేఖ

తాను సైనికశాఖలో చేరి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నానని

భోపాల్, డిసెం 2

భారతదేశంపై చైనాదురాక్రమణ తత్వాన్ని వెలువరిస్తున్నంత కాలమూ తాను స్వచ్ఛందంగా వచ్చి సైనిక శాఖలోగాని వైమానిక శాఖలోగాని పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని భోపాల్ నవాబు ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాస్తూ వెల్లడించారు. భోపాల్ నవాబు వయస్సు 62 సంవత్సరాలు.

మాతృదేశ రక్షణకోసం ఒక్కముస్లిమైనా సరే వెనుకాడ బోడని కూడా భోపాల్ నవాబు వ్రాశాడు.

ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఏర్పడదు

వచ్చేఏప్రిల్ నాటికి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగా ప్రస్తుత బొంబాయిరాష్ట్రి విభజన

న్యూఢిల్లీ, డిసెం 2

బొంబాయి రాష్ట్రి విభజన విషయమై తననివేదికను ఖరారు చేయడానికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నియమించిన 9 మంది సభ్యులుగల కమిటీ నేడిక్కడ మూడుగంటల పాటు సమావేశమైనది. రేపు చివరి సమావేశం జరుగుతుంది. ఆ తరువాత మధ్యాహ్నం ప్రారంభమయ్యే కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి నివేదిక సమర్పించబడుతుంది.

నేటి సమావేశానంతరం కమిటీ అధ్యక్షుడు పండిట్ పంత్ విలేఖరులతో ముచ్చటిస్తూ కొన్ని ముఖ్యమైన అంశాలపై నిర్ణయాలు జరిగినవనీ, నివేదికను రేపు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పిస్తామనీ అన్నారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో బొంబాయి రాష్ట్రివిభజనను ఉద్దేశిస్తూ బిల్లు ప్రతిపాదించడం సాధ్యపడక పోవచ్చునన్నారు. ఈవిషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అంతిమ నిర్ణయాన్ని గైకొంటుందని అన్నారు. అయితే అది పార్టీ స్థాయి నిర్ణయం. ప్రభుత్వం ఈవిషయాన్ని ఎప్పుడు పరిశీలిస్తుందో తనకు తెలియదన్నారు.

ప్రత్యేక విదర్భరాష్ట్రి విషయమై సమన్వయాన్ని సాధించడంలో కమిటీ విఫలమైనదా అని ప్రశ్నించగా కమిటీ ఆసమస్యను ఆలోచిస్తుందన్నారు.

ఆవివర్గాల ద్వారా తెలుస్తున్న దానినిబట్టి బొంబాయి రాష్ట్రిన్ని మహారాష్ట్రి, గుజరాత్‌లుగా రెండే ప్రత్యేక రాష్ట్రాలుగా విభజించడానికి కమిటీ అనుకూలముగా ఉంది. వచ్చే సంవత్సరం ఏప్రిల్‌లో కొత్త రాష్ట్రాలు ఏర్పడగలవు.

ప్రత్యేక విదర్భరాష్ట్రం ఏర్పాటు కావాలనే అభ్యర్థనను కమిటీ ఆమోదించలేదట. అయితే నాగపూర్ నగర ప్రాముఖ్యమును పరిపోషించడానికి చర్యల్ని గైకొనాలని సూచించిందట.

విదర్భ సమస్యపై ఒప్పందం యేదీ కుదుర్చుకోబడరాదని కమిటీ వర్కింగ్ కమిటీని కోరుతుందట.

బొంబాయి అదనపు రెవిన్యూను ప్రతిపాదిత రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే విషయమై ఒప్పందం కుదిరినా యింకా ఆర్థిక సంబంధమైన యితర అంశాలపై పరిష్కారం కుదరవలసి ఉందని తెలుస్తున్నది.

దాంగ్ జిల్లా, పశ్చిమ ఖండేష్ విషయమైగల వివాదం పరిష్కరించబడింది. దాంగ్ జిల్లా గుజరాత్‌లోనూ పశ్చిమ ఖండేష్ మహారాష్ట్రిలోనూ విలీనం చేయబడుతాయి.

విదర్భ మహారాష్ట్రిలో విలీనం చేయబడితే, ఆ విలీనీకరణ తనకు ప్రయోజనకరం కాదని తేలితే వారు రెండేళ్ల తరువాత విడిపోవడానికి అవకాశమివ్వాలని విదర్భ నాయకులు రాజీ ప్రతిపాదన చేస్తున్నారు.

గుజరాత్ రాజధాని బరోడా కావాలా, అహ్మదాబాద్ కావాలా అనే విషయమై గుజరాత్ నాయకులు చర్చలు జరుపుతున్నారు.

శ్రీ ఎం.ఎస్. ఆనే నాయకత్వంలో విదర్భ ప్రతినిధి వర్గం ఒకటి హోం మంత్రి శ్రీ పంత్‌ను కలసి ప్రత్యేక విదర్భ రాష్ట్రం ఉండాలంటూ తమ అభ్యర్థనను పునరుద్ఘాటించినది.

స్వర్ణాక్షరాలతో లిఖించదగిన దినం

మెదక్ జిల్లా పరిషత్తును ప్రారంభిస్తూ మంత్రి మెహదీ నవాజ్ జంగ్ ఉద్బోధ

సంగారెడ్డి, డిసెం 2

భారత దేశ చరిత్రలో డిసెంబరు 1 వ తేదీ స్వర్ణాక్షర విలిఖితం కాదగిన ప్రాధాన్యాన్ని గడించుకొన్నదని నిన్న మెదక్ జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం కావిస్తూ రాష్ట్రి సహకార గృహనిర్మాణశాఖ మంత్రి మెహిదీ నవాజుజంగ్ అన్నారు.

జిల్లా పరిషదధ్యక్షుడు శ్రీనరసింహారెడ్డి (ఎం.ఎల్.ఏ) మంత్రికి స్వాగతమిస్తూ జిల్లా పరిషత్తు సత్సంప్రదాయాల్ని అనుసరించి విజయవంతం కాగలదని ఆశించారు.

మంత్రి మెహదీనవాజు జంగ్ అధికార వికేంద్రీకరణ పథకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజవేసినందుకు గర్వించాలంటూ జిల్లా పరిషత్తు తన బాధ్యతల నిర్వహణలో సంపూర్ణంగా కృషి చేయాలన్నారు. పరిషత్తు సభ్యులు తమలోని స్వల్ప విభేదాల్ని మరచిపోయి దేశం మేలుకోసం పని చేయాలని కూడా ఆయన ఉద్బోధించారు,

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎన్. కపూర్ జిల్లా పరిషత్తు చట్టం విశేషాలను వివరించారు.

డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ పి.వి.రాజేశ్వరరావు, శ్రీ ఎం. బాగారెడ్డి, శ్రీ అప్పారావు పేట్కుర్, శ్రీగురువారెడ్డి, శ్రీకృష్ణమాచారి (ఎం. ఎల్. ఏ. లు), పటంచేరు బ్లాకు పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి కూడా ప్రసంగించారు.

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ జె. రాంరెడ్డి ధన్యవాదా లర్పించారు.

జిల్లా పరిషత్తు కార్యాలయానికి కూడా నిన్ననే కలెక్టరేటులో మంత్రి మెహిదీనవాజుజంగ్ ప్రారంభోత్సవం చేశారు. పరిషత్తుకార్యదర్శి ఎం.జియా యుద్దీన్ (హెచ్.ఎ.ఎస్) కార్యాలయ విభాగాల్ని చూపారు.

మంత్రి మెహిదీనవాజు జంగ్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకును కూడా నిన్న సందర్శించారు.

సింహళ స్పీకర్‌పై నిరసనతీర్మానం ఓటమి

కొలంబో, డిసెం 2

సింహళ ప్రతినిధుల సభ స్పీకర్ శ్రీ హెచ్.ఎస్. ఇస్మాయిల్‌కు వ్యతిరేకముగా ప్రతిపక్షం తెచ్చిన ప్రతిపాదన 86-24 ఓట్ల తేడాతో వీగిపోయింది

నవంబర్ 24 న ప్రారంభమయిన ప్రతినిధుల సభలో ప్రజల గ్యాలరీలను మూసివేసిన స్పీకరు చర్య కు నిరసన తెలుపుతూ అప్రతిపాదన తెలిపింది.

ఇండో-చైనాసరిహద్దువివాదంపై నెహ్రూ-ఐసెన్‌హోవర్ చర్చలు

శిఖరాగ్ర సమావేశం ఏప్రిల్‌లో ప్యారిస్‌లో జరగాలని అడినాయర్

ప్యారిస్, డిసెం 2

తూర్పు-పశ్చిమ దేశాల శిఖరాగ్ర సమావేశానికి సరియైన తేదీ ఏప్రిల్ రెండో భాగములో ఉంటుందనీ, ఆ సమావేశం ప్యారిస్‌లో జరగడం తగిడంటుందనీ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డా॥ కొనార్డు అడినాయర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ఫ్రెంచి అధ్యక్షుడు డి గాలీతో చర్యల్ని కొనసాగిస్తూ మధ్యలో విలేఖరుల్ని కలుసుకొన్న అడినాయర్ ముఖ్యాంశాలన్నిటిపైనా ఫ్రెంచి ప్రభుత్వము తన పరిభుత్వం మధ్య పూర్తి అంగీకారం ఉందన్నారు. శిఖరాగ్ర సమావేశం. నిరాయుధీకరణ విషయంలో కూడ తమ మధ్య ఒప్పందం కుదిరిందన్నారు.

పింప్రీలో పెన్సిలిన్ పరీక్షించే పద్ధతి

మార్పుకు గురయిందనే వార్త నిజంకాదని శ్రీ కర్మార్కర్

న్యూఢిల్లీ, డిసెం 2

పింప్రీలో పెన్సిలిన్‌ను పరీక్షించే పద్ధతిలో నియమాలకు విరుద్ధముగా మార్పు జరిగిందని సభ్యులుచేసిన ఆరోపణల్ని నేడు రాజ్యసభలో ఆరోగ్య, పరిశ్రమల మంత్రులు ఖండించారు. త్రిపాఠీకి ఇంజక్షన్ ఇచ్చిన పెన్సిలిను పరీక్షకు లండన్, వాషింగ్టన్‌లకు పంపబడిందని శ్రీ కర్మార్కర్ అన్నారు.

దివాన్ చమన్‌లాల్ అడిగిన ఒక అవ్యవధిప్రశ్నకుఆరోగ్యమంత్రిశ్రీ డి.పి.కర్మార్కర్ జవాబిస్తూ శ్రీ వి. డి. త్రిపాఠీ (ఎం.పి.) కి ఇంజక్షన్ యిచ్చిన జట్టులోని పెన్సిలిన్ నియమాల ప్రకారము మూడుపరీక్షలకు తట్టుకోలేదనే ఆరోపణల్ని ఖండించారు. (పెన్సిలిన్ ఇంజక్షన్ యివ్వబడిన వెంటనే శ్రీ త్రిపాఠీ చనిపోవడం పాఠకులకు విదితమే).

ఈ విషయమై వదంతుల్ని తాను లాబీలలో విన్నాననీ పింప్రీ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరును ఆ విషయము అడగగా అదిసరికాదని చెప్పారనీ శ్రీ కర్మార్కర్ అన్నారు.

పెన్సిలిన్ స్వభావాన్ని పరీక్షించే యూనిట్ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ కంట్రోలు నుండి మార్పుబడిందనే ఆరోపణను పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా ఖండించారు.

ఇండో-పాక్ వివాదాలు పరిష్కరించబడాలని కూడ అమెరికా వాంఛిస్తున్నదని ఐక్ వివరణ

వాషింగ్టన్, డిసెం 2

తాను త్వరలో ఢిల్లీ వెళ్ళినప్పుడు ఇండియా-చైనాల మధ్యగల సరిహద్దు వివాదాన్ని గురించి భారత ప్రధాని నెహ్రూతో చర్చించడం తనకు సంతోషకరమని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

రేపు రాత్రి తాను ప్రారంభించనున్న 11 దేశాల పర్యటనలో అమెరికా శాంతి కాముకత్వాన్ని చాటగలనని ఆయనన్నారు.

ఐసెన్‌హోవర్ తన పర్యటనను గురించి ప్రస్తావిస్తూ పాకిస్తాన్-ఇండియాలమధ్య యిబ్బందుల్ని కూడ ప్రస్తావించారు.

ఈ రెండు దేశాలపట్ల అమెరికాకు చాలశ్రద్ధ ఉన్నదన్నారు.

సింధు నదీజలాల్ని సక్రమంగా పంపిణీ చేయడంలో ప్రపంచ బ్యాంక్ చాల మంచి పని చేసిందన్నారు.

ఉభయదేశాలమధ్య వివాదాల పరిష్కారానికి యిది దారితీస్తే అది చాలా గొప్ప విషయమే అవుతుందన్నారు. ఈసామరస్యం బలవంతంగా గాక రాయబారాలద్వారా సాధించబడింది.

మరో స్త్రీ కన్న శిశువును అపహరించిన కారణం

న్యూఢిల్లీ, డిసెం 2

గత సోమవారం యిక్కడొక ప్రసూతి గృహంలో శిశువు పుట్టిన అరగంటకే ఆ శిశువును అపహరించి తీసుకొని పోయిన ఒక స్త్రీని పోలీసులు పట్టుకొని ఆమె దగ్గరున్న ఆ శిశువును కన్నతల్లికి అప్పగించారు.

పాత ఢిల్లీలోని చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక యింట్లో శిశువు పుట్టినట్లు అనుమానం కల్గించే పరిస్థితులలో సమాచారం అందగా పోలీసులు ఆ యింటిపై దాడిచేసి తల్లినీ పిల్లనూ కస్టడీలోనికి తీసుకొన్నారు. తరువాత ఆశిశువు ఆసుపత్రిలో శిశువునుపోగొట్టుకొన్న స్త్రీకి పుట్టినదేననిస్పష్టపడింది.

శిశువును అపహరించిన స్త్రీకి వివాహమై ఐదేండ్లయినా సంతానం కలగలేదట. పిల్లలు పుట్టకుంటే మరోపెళ్ళి చేసుకొంటానని భర్త అన్నాడట. బంధువులు వేదించుకు తినే వారట.

సూర్యాపేటలో రిక్షాలవారి సమ్మె

సూర్యాపేట, డిసెం 2

నల్లగొండజిల్లా సూర్యాపేట పట్టణానికి చెందిన సుమారు 100 మంది రిక్షావారు నవంబర్ 29వ తేదీ ఉదయము నుండి సమ్మె చేస్తున్నారు.

రిక్షా యజమానులు రిక్షా కిరాయలను రోజుకు రు. 1-50 నుండి రు. 1-25 కు తగ్గించాలనీ, చిన్న చిన్న మరమ్మతులనుయజమానులే చేయించాలనీ కోరుతూ వారు సమ్మె చేస్తున్నారు.

ఆదివారాలలో కిరాయ తీసుకోకుండా ఉండడానికి యజమానులు నిర్ణయించినా రిక్షావారు సంతృప్తి పడక సమ్మెను కొనసాగించారని చెప్పబడుతున్నది. ఈ సమస్య యింకా చర్చలో ఉంది.

సి'బాదు కంటోన్మెంటు బోర్డు

మడ్‌పోర్టు ద్విసభ్య స్థానానికి ఫిబ్రవరి 13న ఎన్నికలు

సికింద్రాబాద్, డిసెం 2

సికింద్రాబాద్ కంటోన్మెంటులోర్డు మడ్‌పోర్టు వార్డు 2 నియోజకవర్గానికి గాను జనరల్, రిజర్వుడ్ సీట్లకు ఎన్నికల కార్యక్రమం ఇలా నిర్ణయింపబడింది:

నామినేషన్ పత్రాలదాఖలు డిసెంబరు 23 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలు, నామినేషన్ పత్రాల పరిశీలన 28 వ తేదీ, ఉపసంహరణలకు గడువు 1960 జనవరి 6 వ తేదీ సాయంత్రం 4 గంటలు, పోలింగ్ ఫిబ్రవరి 3.

ఇరాక్ ప్రధాని జనరల్ కాశిం ఆరోగ్యం

పూర్తిగా కోలుకున్నట్లు ప్రకటన

బగ్దాద్, డిసెం 2

ఇరాక్ ప్రధాని కాశిం నేడిక్కడ ఆసుపత్రిలో విలేఖరులతోముచ్చటిస్తూ తాను యిటీవలి గాయాలనుండి పూర్తిగా కోలుకొన్నాననీ, రేపు ఆసుపత్రినుండి విడుదలవుతాననీ అన్నారు.

ఆయనపై హత్యా ప్రయత్నాలు జరగడంవలన గత అక్టోబర్ 7 న ఆసుపత్రిలో చేరడం పాఠకులకు విదితమే.

ALWAYS USE

SIRSILK Fabrics

AGENTS

RUNGTA & CO

HYD'BAD . SEC'BAD

3360 — PHONE — 74291

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము, సికింద్రాబాద్

నెం: 3008/T. I. T. తే: 30-11-1959

టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనుల నిర్వహించుటకుగాను మున్సిపల్ కార్పొరేషన్సు, హైద్రాబాద్ అండ్ సికింద్రాబాద్, చీఫ్ ఇంజనీర్, బిల్డింగ్స్ అండ్ పబ్లిక్ హెల్తు, సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు మరియు పి. డబ్ల్యు. డి. బిల్డింగ్స్ డివిజన్ హైద్రాబాద్‌లలో రిజిస్టరయియున్న కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:-

క్రమ సంఖ్య	పని పేరు	ప్రదేశము	కంట్రాక్టు మొత్తం	టెండరు వెంట చెల్లించవలసిన డిపాజిట్ పైకం	పని పూర్తి చేయవలసిన గడువు
1.	8 డబుల్ రూమ్ టెనెమెంట్స్ (గ్రూప్ నెం. 1) నిర్మాణము.	మారేడపల్లి	రు. 39360/-	రు. 984/-	మార్కవుట్ తేదీ నుండి 2 మాసములు
2.	8 డబుల్ రూమ్ టెనెమెంట్స్ (గ్రూప్ నెం. 2) నిర్మాణము.	మారేడపల్లి	రు. 39360/-	రు. 984/-	మార్కవుట్ తేదీ నుండి 2 మాసములు

నోటు:- 1. రు. 1-00 చెల్లించిన యీ కార్యాలయమునుండి టెండరు ఫారములు పొందవచ్చును.
2. ప్లానులు వివరము, స్పెసిఫికేషనులు, కంట్రాక్టు నిబంధనలు యీ కార్యాలయమునందు పనివేళలలో చూడవచ్చును.
3 టెండర్లు 7-12-1959 సా॥ 2-0 గం॥ సిటీఇంజనీర్‌కు అందజేయవలెను.
4. ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారము యితర నిబంధనలు మార్చకుండా వుంచనైనది.

(సం) సూపరింటెండెంట్.
టౌన్ ఇంప్రూమెంట్ ట్రస్టు,
సికింద్రాబాద్, తే: 30-11-59.

(సం) ఎం. ధర్మరాజ్ మాథుర్,
కమీషనర్
సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

అభ్రకం ఎగుమతివల్ల ఆరునెలల్లో 5న్నర కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, డిసెం 2

అభ్రకం ఎగుమతులవల్ల ఈసంవత్సరం మొదటి సగంలో 5.41 కోట్ల రూపాయలు లభించాయి. క్రిందటి సంవత్సరం యిదే కాలానికి ఆ రీత్యా వచ్చిన మొత్తం 4.72 కోట్ల రూపాయలు. ఎగుమతుల అభివృద్ధి మండలి అభ్రకం ఎగుమతిచేసేముందు పరీక్షించడానికి రూపొందించిన పథకం త్వరలో అమలులోకి వస్తుంది. అమెరికా, జపాను, ఐరోపాదేశాలు అభ్రకాన్ని భారతదేశంనుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి. అభ్రకం ఎగుమతులను పెంపొందించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర శ్రీయుతులు దామాని, యస్. ఆర్. మునిస్వామి ప్రభృతుల ప్రశ్నకు యిచ్చిన సమాధానంలోపై సమాచారాన్ని తెలియచేశారు

బీదర్ జిల్లా మేజిస్ట్రేట్

మైసూరు రాష్ట్రము హారు యీ విధముగా వ్రాస్తున్నారు: సుప్రసిద్ధ డాక్టర్ లుఖ్మాన్ గారిచే నా కండ్లను పరీక్ష చేయించుకున్నాను. వారు నాకు కండ్ల జోళ్ళను ఇచ్చారు. ఇవి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. కండ్ల పరీక్ష చేయించుకొనేందుకు వచ్చే రోగులందరికీ వీరు చేతనైన సహాయంచేస్తారు. నవీన పరికరాలతోఉన్న వీరి షో రూములు ప్రజలకు సహాయకారులు. ప్రజల సంతోషంకొరకు వీరు చేసే సేవకు అభినందనీయులు. వీరి షో రూములకు రాకముందు యితర షో రూములను సందర్శించాను. కాని హైద్రాబాద్, నిజాంషాహి రోడ్‌లో వున్న వీరి "జనతా ఆప్టిషియన్స్" లోని ప్రశాంత వాతావరణం యెక్కడా చూడకపోవడమేగాకుండా చాలా సంతృప్తినిచ్చింది. వీరిచ్చే కంటి అద్దాలలో అద్భుతమైన పనితనం ఉంది.

(సం) శ్రీ రహీంఅహమద్,
తేది: 2-10-1957.

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్.
తే: 30-11-59

ప్రకటన

1955 హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టపు 418 సెక్షన్ ప్రకారము ఇందుమూలమున ప్రజలకు తెలియజేయడ మేమనగా సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను వారి మంజూరితో "హిమ్మత్ నగర్" ప్రదేశపు పేరు మార్చబడి యిక ముందు నుండి వైదిక్ నగర్ గా వ్యవహరించబడునని గ్రహించగలరు.

(సం) ఎం. ధర్మరాజ్ మాథూర్
కమీషనర్
మున్సిపల్ కార్పొరేషన్,
సికింద్రాబాద్.

ఈ సంవత్సరమునకు
ఉత్తమ చిత్రము
జెమినీస్

సైరా (హిందీ)

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జానీవాకర్.

జమ్‌ఖుడ్ హైద్రాబాదు.
అజంతా సికింద్రాబాదు.

ప్రతి రోజు 3 ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

అశోక్ - నిజామాబాద్
లిబర్టీ - నాందేడ్
విజయ - లాతూర్
(Bahar)

వికారి సం॥ మార్గశిర శు॥ నవమి
రా 12-11 పూ షా ఉ 9-36
సా ప 4-55 మొ: 6-28 వరకు
(శాలివాహన శకము: 12-9-1881)
1959 నవంబరు 3 గురువారము

ముందంజకులెక్క

"భానులుత్రవ్వియు, గృహములునిర్మించియు మనము నాగరికతలో యెంతముందుకు వెళ్ళినదియు లెక్కగట్టగలము. బీదలకు మనమెట్లు ఉపయోగపడితిమను దానినిబట్టి యేదానిని లెక్కకట్టవలెను. వారియెడల మన మెంత ప్రేమతోవ్యవహరింతుమో అంతవరకే సభ్యతలో మనముముందంజ వేసినట్లు యెంచబడును."

--- వినోబా

గోలకొండ
పత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 3
గురువారము

కాంగ్రెసులో క్రమశిక్షణ

కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ఉల్లంఘింపబడుచున్న సంఘటనల వార్తలు యీ మధ్య వివిధ ప్రాంతాలనుండి వచ్చినవి. ఈ వార్తలను పరిశీలించినప్పుడు, సంస్థలో క్రమశిక్షణనుకాపాడుటకొరకు సకాలములో తగు యేర్పాటులు జరుగవలసి యుండునని వెల్లడి యగుచున్నది. ఇట్లు జరుగక పోయినచో సంస్థయొక్క అస్తిత్వానికి ప్రమాదము వాటిల్లగల ముప్పు గోచరించుచున్నది. కాంగ్రెస్ సంఘాలమీద ఆధిపత్యము సంపాదించుటకొరకు యితర అధికార సంఘాలను ఆక్రమించుట కొరకును క్రమశిక్షణ ఉల్లంఘింపబడుచున్నదని స్పష్టమగుచున్నది. ఇది మిక్కిలి అవాంఛనీయమైన పరిణామము.

శైశవదశలోనున్న మనప్రజాస్వామికము సక్రమముగా అభివృద్ధిచెందిపటిష్ఠముకావలెననినచో సువ్యవస్థితములైన రాజకీయ పక్షాలు మిక్కిలి అవశ్యకములు. మన దేశములో యీ నాడు అఖిలభారత స్థాయిగలిగి, బలమైన వ్యవస్థగలిగి ప్రజాస్వామ్యయుతమైన రాజకీయ పక్షము కాంగ్రెస్ ఒక్కటే. కాంగ్రెసులో నీతి, నిజాయితీలకు నువ్వులు నీళ్ళు వదలబడి, క్రమశిక్షణ ఉల్లంఘింపబడినచో కాంగ్రెస్ సంస్థకేకాక, ప్రజాస్వామికానికి, దేశానికి హాని కలుగగల ప్రమాదము కనుపించుచున్నది. కావున కాంగ్రెస్‌ను నిర్మల సంస్థగా పటిష్ఠము చేయవలసిన కర్తవ్యమును గూర్చి కాంగ్రెస్ వాదులందరు జాగుగా ఆలోచించి తమ బాధ్యతలను నిర్వహించుటకు పూనుకొనవలసియుండును.

ఈ సందర్భమున కొన్ని వివరాలను పరిశీలించుట అప్రస్తుతము కాజాలదు. ఈ మధ్యన ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను పరిశీలించుటకు నియుక్తులైన శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు, అక్కడి కాంగ్రెస్ సభ్యత్వ పత్రాలను పరిశీలించినప్పుడు, అందులో సుమారు ఒక లక్షవరకు బూటకపు సభ్యత్వ పత్రాలు కలవను సత్యము ఋజువైనట్లు నవంబరు 30 వ తేదీ నాడు హిందూ దినపత్రికలో పడిన వార్త తెలియజేసినది. ఇది అత్యంత సంతాపకరమైన సంగతి. సత్యము, అహింసలను పాటించు కాంగ్రెసు సంస్థలో యిటువంటి బూటకాలు జరుగుట దుస్సహమైన సంగతి. ఇతర ప్రాంతాల నుండికూడ యిటువంటివార్తలు కొన్నిచేరినవి. సుమారు రెండు సంవత్సరాలక్రింద, ఆంధ్రప్రదేశ్ శాసనసభనుండిరాజ్యసభకుజరిగిన యెన్నికలలో కాంగ్రెస్ సభ్యులు కొందరు చేసిన మోసము వలన, కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి ఓడిపోయియుండెను. కొన్ని నెలల కింద హైద్రాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘ యెన్నికలలో కాంగ్రెసుకు అధికసంఖ్యాబలముఉన్నప్పటికిని, కాంగ్రెస్ నిలిపిన అభ్యర్థులు ఓడిపోయినారు. ఈ మధ్యన మన పంచాయితీ సంఘాలకు జరిగిన కోఆప్షన్‌లో యీ విధమైన మోసాలు కొన్ని బయటపడినవి. ఆదిలాబాదుజిల్లా పరిషత్తుకు కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవుట, యీవిధమైన మోసమునకు, క్రమశిక్షణ ఉల్లంఘింపుకు మరొక ముఖ్యమైన తార్కాణమైయున్నది. ప్రదేశ్ అధ్యక్షులు మరియు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి జారీచేసిన విప్ గూడ పాటింపబడలేదని వెల్లడియగుచున్నది. ఇటువంటి విద్రోహకరమైన చర్యలు కాంగ్రెస్ సంస్థకు అత్యంత ప్రమాదకరములు.

కాంగ్రెస్‌ను పటిష్ఠముచేయుటకు తీసికొనవలసిన చర్యలను గూర్చి, పరిశీలించి తగుసూచనలు జేయుటకు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీని యమించిన సంఘముచేసిన సూచనలు యీ సందర్భమున గమనించదగియున్నవి. గ్రూపుతత్వము యీ నాడు కాంగ్రెస్‌లో నీతి నిజాయతీల లోపానికిని, క్రమశిక్షణారాహిత్యానికిని కారణమైయున్నట్లు యీ సూచనలు తెలియజేయుచున్నవి. అధికారములో నున్నవారు దానిని నిలుపుకొనుటకు ముఠాలను యేర్పాటుచేసికొని, వానిని బలపరచుటకొరకు చేయు ప్రయత్నాల వలన అనేక క్లిష్టసమస్యలు ఉత్పన్నమగుచున్నవి. ఈ సమస్యలను గూర్చి యీసంఘము కొన్ని సూచనలు గావించినది. వ్యవస్థలో చేయవలసిన యేర్పాటులనుగూర్చి కూడ యీసంఘము కొన్నిసూచనలు గావించినది. ఈ సూచనలను అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గము మరియు పార్లమెంటరీ బోర్డు బాగుగా పరిశీలించి, కాంగ్రెస్ సంస్థను నిర్మల సంస్థగా రూపొందించి, శక్తిమంతము గావించుటకొరకు అవసరమైన నిర్ణయాలను గావించి, ఆ నిర్ణయాలను అమలు చేయుటకు తగిన చర్యలు తీసికొన గలవని ఆశించుచున్నాము.

భూపేశ్‌గుప్త కౌన్ హై? చీన్‌కిదలాల్ హై?

బొంబాయిసభలో గలభా

బొంబాయి, డిసెంబరు 1

బొంబాయి కమ్యూనిస్టుపార్టీ ఇక్కడ సుందర్‌బాయి హాలులో ఏర్పాటు చేసిన సభను విచ్ఛిన్నం చేయప్రయత్నించిన అరడజనుమందిని కమ్యూనిస్టులు వారి అనుయాయులు చుట్టుముట్టి బలవంతంగా అవలకు నెట్టివేశారు. వీరు భూపేశ్‌గుప్తకౌన్ హై? లాల్‌ఝండా క్యాహై? చీన్‌కిదలాల్ హై? అని అరచారు. రాజ్యసభలోని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు భూపేశ్‌గుప్త ప్రధానవక్తగా ఈసభలో పాల్గొన్నాడు.

ఉత్తర ధ్రువ ప్రాంతంలో కేవలం శాంతియుతశాస్త్రీయ పరిశోధనలు మాత్రమే

12 రాజ్యాలమధ్య అపూర్వమైన ఒప్పందం

వాషింగ్టన్, డిసెంబర్ 2

ఐదు మిలియన్‌ల చదరపు మైళ్ళ విస్తీర్ణంగల యావత్తు ఉత్తర ధ్రువ ప్రాంతాన్ని శాంతియుత శాస్త్రీయ పరిశోధనలకు మాత్రమే ఉపయోగపరుచుకోవాలని ఒప్పుకుంటూ రష్యాతో సహా 12 దేశాలు గత ఏడు వారాల తీవ్ర మంతనాల ఫలితంగా నిన్న ఒడంబడిక కుదుర్చుకున్నాయి.

అంటార్కిటిక్ ప్రాంతాన్ని శాంతియుత శాస్త్రీయ పరిశోధనలకే వినియోగిస్తున్నదీ లేనిదీ పరిశీలించేందుకు ఒక అంతర్జాతీయ పరిశీలక యంత్రాంగానికి కూడా యీ ఒడంబడికలో ఒప్పందం కుదిరింది. అసలు అంతర్జాతీయ పరిశీలనకు ఒప్పందం అంటూ కుదరడం ప్రపంచంలో ఇదేమొదటిసారి.

ఈఒప్పందం పాశ్చాత్య పాశ్చాత్య నిరాయుధీకరణ చర్చలకు మంచి ప్రోత్సాహం కాగలదనీ యీ చర్చల సందర్భంలోకూడ పరిశీలన-కంట్రోలు యంత్రాంగం ఒకటి ఏర్పాటు కావలసి ఉన్నదని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానించాయి.

ఈ ఒప్పందంమీద నిన్న సంతకాలు చేసిన రాజ్యాలు ఇవి:అర్జెంటినా,ఆస్ట్రేలియా, బెల్జియం,బ్రిటన్,చిలీ,ఫ్రాన్స్, జపాన్,న్యూజీలాండ్,నార్వే,దక్షిణాఫ్రికా, రష్యా, అమెరికా.

ఇండియాలో ఆంగ్లసారస్వత గోష్ఠులు

న్యూఢిల్లీ, డిసెంబరు 2

ఇండియాలో నాలుగు కేంద్రాలందు ఆంగ్లసారస్వత గోష్ఠులను నిర్వహించటానికై బ్రిటిష్ కౌన్సిలుయాజమాన్యాన ముగ్గురు ఇంగ్లీషు సారస్వత నిపుణులతో కూడిన బృందం ఒకటి ఈ శీతాకాలంలో భారతదేశంవచ్చినది. ప్రొఫెసర్ పీటర్ బటర్ వాయకుడుగా ఉండే ఈబృందంలో డా॥ డి. జె. ఎన్. రైట్, ప్రొఫెసర్ విలియమ్ వాల్టు సభ్యులుగా ఉంటారు.ఇండియా అంతటాగల యూనివర్సిటీలనుంచి వచ్చే డెలిగేట్లు ఈగోష్ఠులకు హాజరవుతారు. నవంబరు 30 నుంచి డిసెంబరు 9 వరకు ఢిల్లీ యూనివర్సిటీలోను, డిసెంబరు 14 నుంచి 23వరకు కలకత్తా బ్రిటిష్ కౌన్సిలు కేంద్రంలోను, జనవరి 1 నుంచి 9 వరకు బరోడాయూనివర్సిటీలోను, జనవరి 12 నుంచి 20 వరకు మైసూరు యూనివర్సిటీలోను ఈ గోష్ఠులు జరుగుతాయి.

డిసెంబరు 6 న జాతీయ సైనిక విద్యార్థి దళం వార్షికోత్సవాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 2

జాతీయ సైనిక విద్యార్థిదళం యీ సంవత్సరం డిసెంబరు 6 వ తేదీ ఆదివారంనాడు తన 11 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకొనుచున్నది. ఆరోజున దేశంలోని జాతీయ సైనిక విద్యార్థిదళం అన్నియూనిట్లూ సైనిక కవాతులనూ, క్రీడల పోటీలనూ, ఊరేగింపులూ, విమానాల నమూనాల ప్రదర్శనలు, వినోదకార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఆకాశవాణి ప్రాంతీయ కేంద్రాలు భారతదేశములోని యువజనోద్యమం ముఖ్య విశేషాలను ప్రసారంచేస్తాయి. జాతీయ సైనిక విద్యార్థి దళంపట్ల ప్రజలఆదరాభిమానాలు పెంపొందించి ఆదరణనిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి పౌరసత్వపు విలువనుగురించి ప్రజలకు తెలియజెప్పడమే యీఉత్సవాల ప్రధానలక్ష్యం.

సింగపూర్ అధిపతి

ఇషాక్ నియామకం

సింగపూర్, డిసెం 2

సింగపూర్‌కు ఇస్సుయూసుఫ్ బిన్ ఇషాక్ అధిపతిగా నియమింపబడినాడు. ఇతను మాజీ పత్రికా సంపాదకుడు. ఈతను 3వ తేదీన అధికారాన్ని స్వీకరిస్తాడు. ఈ సందర్భంగా వారం రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి.

నల్గొండజిల్లా పరిషత్తు

శ్రీ జి. ఎస్. రెడ్డి, శ్రీ సీతారామారావుల ఎన్నిక

నల్గొండ, డిసెం 2

నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా శ్రీ జి. ఎస్. రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. వి. సీతారామారావు ఎన్నికయ్యారు.

పచ్చఅణాలు, పచ్చ అర్ధణాలు

హైద్రాబాద్, డిసెం 2

భారత ప్రభుత్వపు డిమానెటైజేషన్ ఉత్తర్వు 1960 జనవరి 1 వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఆ తేదీ నుంచి పచ్చని రాతి వెండి- ఇత్తడి అణాలు, అర్ధణాలు చెల్లవు. అలా చెల్లనేరవన్న నిర్ణయం మూడునెల్ల క్రితమే ప్రజలకు తెలుపబడినప్పటికీ ఆనాణెములను ప్రజలు ఇచ్చివెయ్యడం చాలా నెమ్మదిగా జరుగుతూ వుంది. ప్రజలు వాటిని త్వరగా ఇచ్చివెయ్యాలి. లేకపోతే చివరి రోజులలో జనం గుంపులుగా గుమిగూడి తొక్కిడివుండవచ్చు. కనుక ప్రజలు ముందుగానే ఆ నాణెములను ఇచ్చేసెయ్యడం మంచిది. అందుచేత ఆ నాణెములు ఎవరిచేతికి వస్తాయో వారు వాటిని మరొకరికి ఇవ్వకుండా, ఇండియా రిజర్వు బ్యాంకు కార్యాలయాలలోగాని, ఆ బ్యాంకు ఏజెంట్లకుగాని, ప్రభుత్వ ట్రెజరీలలోగాని ఇచ్చివేసినట్లయితే యీనాణెముల ఉపసంహరణ చాలా సులభం కాగలదు. అలాటి నాణెములను ప్రజలు తాము డబ్బు చెల్లించవలసిన రైల్వే కార్యాలయాలలోనూ, పోస్టాఫీసులలో కూడా ఇవ్వవచ్చు.

పై రెండు నాణెములు నూత్న సంవత్సరారంభంనుంచి చెల్లకపోయినప్పటికీ వాటిని ఇండియా రిజర్వు బ్యాంకు కార్యాలయాలన్నిటిలోనూ, ప్రభుత్వ లావాదేవీలు జరిపే ఇండియా రిజర్వు బ్యాంకు ఏజెన్సీలన్నిటిలోను, ప్రభుత్వ ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను 1960 జూన్ 30 తేదీవరకు తీసుకొంటారు. అంతేగాక ప్రజలు ఆ నాణెములను తాము డబ్బు చెల్లించవలసిన రైల్వే కార్యాలయాలలోను, పోస్టాఫీసులలోనూ కూడా ఇవ్వవచ్చు. అలా ఆ కార్యాలయాల వారు వాటిని తీసుకొంటారు. ఆ తేదీ తరువాతకూడా తిరిగి మళ్ళీ నోటీసు ఇచ్చేవరకూ ఆ నాణెములను ఇండియా రిజర్వు బ్యాంకు ఇష్యూ డిపార్టుమెంటు కార్యాలయాలవారు తీసుకుంటూనే వుండగలరు.

పంచత్‌హిల్ ఆనకట్ట

న్యూఢిల్లీ, డిసెంబరు 2

దామోదర్‌లోయ కార్పొరేషన్ వారు నిర్మిస్తున్నఆనకట్టలలో నాల్గవదీ పెద్దదీ అయిన పంచత్‌హిల్ ఆనకట్టకు ప్రధాని నెహ్రూ డిసెంబరు 6 వతేదీన ప్రారంభోత్సవం జరుపుతారు.

దీని నిర్మాణం 1952 అక్టోబరులో ప్రారంభమైనది. 1959 సెప్టెంబరులో ముగిసింది.

తిరుమలాయపాలెం పంచాయత్ సమితి ప్రారంభోత్సవసభ

తిరుమలాయపాలెం, డిసెం 2

తిర్మలాయపాలెములోపంచాయత్ సమితి శ్రీ బొడిద్ల వెంకటనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది. ఈ సమితి ప్రారంభోత్సవము శ్రీ సయ్యద్ హాసింఅలీ, (ఖమ్మం జిల్లా కలెక్టరు) చే చేయబడినది. శ్రీ యస్. సుబ్బరాయుడు(జిల్లాప్లానింగ్ ఆఫీసరు) శ్రీ ఆనందరావు (జిల్లావకువైద్యశాఖ అధికారి), శ్రీ నలమల ప్రసాద రావు (జిల్లా కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ) తదితరులు ప్రసంగించిరి.

ఈ సందర్భములో బ్లాకువారిచేఒక ప్రదర్శనశాల ఏర్పాటు చేయబడెను. అందు బ్లాకు కార్యక్రమములు మోడల్సుద్వారా, పటముల ద్వారా చూపబడినవి. పలనాటియుద్ధంబుఅల్లకథ చెప్పబడినది.

ఈ సందర్భములోనే గోసంవర్ధన వారోత్సవము పురస్కరించుకొని పశుప్రదర్శన యేర్పాటు చేయబడినది. ప్రదర్శనలో మంచి పశువుల ఎన్నికకు అధికార, అనధికార సభ్యులచే కమిటీయేర్పాటుచేయబడినది. ఉత్తమ పశువులకు జిల్లాపశుశాఖవారిచే బహుమతులు నిర్ణయించబడినవి. శ్రీసయ్యద్ హాసింఅలీ జిల్లా కలెక్టరుచే పంచబడినవి.

మెకిల్‌రే రాజీనామా ఆమోదం

వాషింగ్టన్, డిసెంబర్ 2

రక్షణశాఖకార్యదర్శినిల్ మెకిల్‌రే రాజీనామాను ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ అంగీకరించి ఆతని డిప్యూటి థామస్ గేట్స్‌ను ఆపదవిలోనియమించాడు.

బి. ఏ, బి. ఎస్సి, బి. కాం పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, డిసెం 2

గత సెప్టెంబరులో జరిగిన బి. ఏ (రెండేళ్ళ డిగ్రీ కోర్సు), బి. ఎస్సి (రెండేళ్ళ డిగ్రీ కోర్సు), బి. కాం (రెండేళ్ళడిగ్రీకోర్సు); బి. [illegible] డిగ్రీ కోర్సు రెండేళ్ళ చివర జరిగిన పర్యవేక్షణ పరీక్ష), అలాగే బి. ఎస్సి, బి. కాంల ప్రథమ పరీక్షల ఫలితాలు యీ దిగువ ఇవ్వబడుతున్నాయి.

రెండేళ్ళడిగ్రీకోర్సు బి.ఏ

మెరిట్ వారిగా ప్రథమ: 2121 2107 2103 1259.

ద్వితీయ: 1253 55 80 83 1395 1467 95 1504 15 49 69 1687 98 1715 1843 49 92 97 98 1950 77 81 86 88 2010 57 61 65 71 86 2110 13 14 17 22 24 27 37 39 56 99 2256 2341 50 51 60 63 66 67 71 81 83 86 99 2408 14 17 28 32 91 2500 13 2661 66 71 2835 3037 38.

తృతీయ: 1254 57 58 63 64 67 77 1320 27 28 31 33 34 35 47 49 51 52 55 57 58 60 64 67 71 73 74 79 85 88 89 94 96 1400 20 22 24 30 40 42 47 58 64 66 68 72 81 82 87 1505 06 29 31 60 64 1660 61 65 68 69 70 72 75 76 78 81 91 92 1702 03 04 05 09 25 1819 22 25 26 34 45 51 54 63 67 69 90 94 1903 04 79 80 82 85 92 95 97 2003 13 18 22 23 24 27 28 32 34 48 49 50 51 60 66 67 80 85 88 89 91 2100 01 04 05 06 08 09 12 16 20 23 26 28 29 30 32 35 45 46 47 48 54 60 94 2205 08 10 12 13 16 18 20 21 26 27 29 30 39 47 48 49 68 71 73 74 76 77 78 79 80 83 84 86 2302 05 10 12 13 14 23 25 28 48 59 64 65 68 69 76 77 85 87 88 90 97 2409 16 29 31 33 42 43 44 45 46 49 57 65 88 90 2504 11 14 15 16 17 18 19 21 22 23 24 25 26 31 34 44 47 48 56 59 60 70 71 74 75 87 88 90 92 96 97 98 99 2602 03 05 08 10 13 16 19 21 22 24 26 27 29 30 35 36 37 39 41 43 44 50 57 60 62 63 65 68 70 79 80 84 86 91 96 2702 03 23 24 25 26 28 34 35 36 39 45 46 50 51 56 58 60 61 87 89 2813 17 19 20 28 30 34 38 39 40 41 44 45 2939 40 41 42 46 81 85 87 98 3007 09 14 16 17 19 22 30 31 32 34 36 39 44 46 47 53 55 56 59 61 62 63 64 66 67 68 72 81 83.

1, 2 పార్టుల్లో నెగ్గినవారు: 1286 87 88 89 90 91 1311 12 1496 1563 80 87 98 1600 01 07 08 09 1873 78 82 2094 95 96 98 2197 2257 2452 2505 06 08 10 12 2768 69 70 71 80 2953.

2, 3 పార్టుల్లో నెగ్గినవారు: 1260 82 1498 1508 62 2045 2340 2673

పార్టు 1 లో నెగ్గినవారు: 1251 1305 06 22 59 63 80 1411 18 21 23 38 1510 14 36 39 99 1730 34 37 39 40 41 42 50 56 58 59 61 63 64 70 73 75 76 78 80 82 84 86 97 1800 01 03 04 05 07 18 46 59 66 1906 10 11 12 17 23 28 29 34 43 46 53 66 67 68 70 72 73 96 2002 04 06 07 08 09 16 25 26 31 36 38 40 47 53 68 83 84 2167 68 76 80 82 85 92 2202 04 19 23 28 32 54 2300 06 33 42 2400 01 02 34 38 47 61 63 71 74 2533 40 51 52 54 58 62 64 2676 92 94 2715 32 40 42 75 99 2800 01 47 56 57 64 66 67 69 70 78 79 84 85 86 93 96 2906 09 14 15 23 26 27 57 60 65 67 68 74 75 77 88 90 93 3000 05 13 18 75 77 79.

పార్టు 2లో నెగ్గినవారు: 1261 69 70 81 92 93 94 95 96 1313 19 23 24 38 39 46 82 83 91 97 1401 02 17 31 45 48 49 59 60 69 70 77 78 92 1516 32 37 38 40 58 68 71 72 73 74 75 76 77 78 81 82 84 85 86 88 89 90 93 95 96 97 1610 18 19 20 21 23 24 25 26 27 28 30 31 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 47 48 49 50 51 1817 24 47 53 70 71 74 76 80 83 84 85 86 87 88 1960 61 63 64 65 98 2046 52 63 99 2198 2255 2346 47 2405 23 24 25 26 50 54 55 2507 35 2654 58 59 72 74 2714 20 63 64 65 67 74 79 82 86 88 92 98 2938 43 44 45 47 48 51 52.

పార్టు 3లో నెగ్గినవారు: 1284 1325 44 45 62 92 1434 37 52 74 84 94 97 99 1500 22 23 28 35 42 48 51 65 67 1841 56 61 1976 2019 20 29 54 81 2203 14 15 33 36 37 38 50 2303 16 24 26 29 32 39 2523 29 63 76 2634 56 64 77 2713 2956 69 79 91 97 3004 08 11 25.

1451 (హిందీలో)
1556 (తెలుగులో)
1816 (ఎకనమిక్స్‌లో)
2687 (ఎకనమిక్స్‌లో)
ప్యాసయ్యారు.

బి. ఎస్సి

మెరిట్‌వారిగా ప్రథమ: 352 469 272 600 454 337 379 576

ద్వితీయ: 11 12 13 28 34 35 36 38 43 52 53 64 69 73 74 94 108 21 49 67 202 17 21 23 33 35 37 40 42 46 47 77 83 325 31 35 40 41 42 43 44 45 47 53 55 57 60 64 65 66 70 76 80 83 87 90 92 453 81 501 10 12 13 17 19 22 23 33 45 47 50 52 59 61 67 77 80 81 83 85 86 89 91 96 617 39.

తృతీయ: 2 14 16 26 32 39 51 58 60 71 78 98 115 35 42 45 69 71 82 86 88 89 90 92 93 96 201 6 10 11 14 18 19 24 26 27 29 36 38 39 44 45 52 59 65 66 67 68 70 87 94 305 8 9 23 24 32 34 50 59 61 68 69 72 73 75 78 81 82 84 85 91 94 449 52 55 57 63 65 68 75 76 79 83 98 99 506 9 14 15 16 20 24 26 30 32 44 51 53 54 55 56 57 58 63 64 66 68 70 71 72 73 74 79 84 88 92 93 94 98 602 9 11 13 18 22 23 25 27 28 29 38

1, 2 పార్టుల్లో నెగ్గిన వారు: 3 4 44 126 27 250 51 302 3

పార్టు 1 లో నెగ్గిన వారు: 5 10 15 17 20 21 22 46 47 48 55 56 65 66 81 83 86 89 92 95 102 30 31 34 36 38 39 40 41 44 47 50 51 53 59 97 98 99 203 5 16 25 30 32 53 55 56 60 63 64 408 11 12 25 26 31 32 43 44 46 51 59 60 62 70 71 73 74 77 78 95 96 508 38 43 46 60 62 603 7 14 15

పార్టు 2 లో నెగ్గిన వారు: 1 79 295 98 99 300 448 565 620

పార్టు 3 లో నెగ్గిన వారు: 8 29 37 54 72 143 54 56 79 91 204 15 34 58 500 3 48

బి. కాం

ద్వితీయ: 734 820 1125 30 50 54.

తృతీయ: 706 09 19 20 22 25 27 29 31 33 36 40 41 42 43 47 50 52 54 55 56 59 60 61 62 66 67 68 71 72 74 75 76 77 83 84 88 800 01 03 04 05 07 09 11 16 17 19 21 23 27 28 58 72 81 82 85 87 89 90 93 94 909 11 21 22 23 24 29 43 51 52 54 56 59 63 66 72 73 75 83 84 85 89 91 92 95 97 1000 01 02 06 16 18 21 54 56 57 1114 15 16 17 23 26 27 29 31 35 40 43 45 46 52 56 60 67 69 75 77 78 79 80 81 82 84 87 88 89 91 95 97 98 99 1201 02 12 23 24 25 26 32.

1, 2 పార్టుల్లో నెగ్గినవారు: 796 864 96 901 1029 30 1113.

2, 3 పార్టుల్లో నెగ్గినవారు: 861 62 1120.

పార్టు 1లో నెగ్గినవారు: 710 21 24 26 28 30 44 46 846 88 97 98 906 26 36 1026 67 93 99 1101 02 22 48 55 1204 07.

పార్టు 2లో నెగ్గినవారు: 701 49 81 97 99 863 65 68 74 903 40 1028 33 34 35 37 38 43 46 1118 19 21 24 28 93.

పార్టు 3లో నెగ్గినవారు: 707 23 37 38 78 899 928 1013 1132 33 39 41 42 49 57 62 63 66 70 71 76 90 1220.

3 ఏళ్ళ డిగ్రీకోర్సు బి. ఏ ప్రథమ పరీక్ష

ఇంగ్లీషులో నెగ్గినవారు: 875 78 79 82 88 903 05 13 15 23 24 26 27 30 33 37 38 44 45 46 47 56 57 58 62 67 73 77 78 79 81 82 87 88 89 90 91 92 94 95 96 97 99 1000 01 02 07 09 11 12 15 16 22 23 24 28 29 36 37 39 45 49 50 54 61 62 63 64 65 71 72 76 78 79 82 85 86 93 94 96 1100 01 02 07 08 12 13 16 17 18 19 29 30 32 50 54 97 1238 39 43 47 48 50 69 76 82 83 84 88 90 93 1305 06 07 08 09 13 15 22 23 27 34 35 40 42 48 60 62 71 73 75 79 85 92 93 97 1402 06 12 16 24 25 26 36 47 55 56 57 59 64 65 68 69 70 71 74 75 77 79 80 82 83 84 85 86 89 94 1508 10 11 12 13 14 16 21 23 24 25 26 29 31 33 50 51 52 53 54 55 56 57 60 61 62 63 64 65.

సెకండ్ లాంగ్వేజిలో నెగ్గినవారు: 875 80 82 83 87 88 89 90 91 92 95 96 97 99 900 01 03 04 05 11 13 15 16 17 19 36 37 38 40 45 48 50 51 52 53 56 62 65 66 67 68 69 71 80 81 82 87 90 92 95 1000 02 04 05 10 18 27 28 30 33 34 35 36 37 38 39 40 43 44 46 1123 24 25 26 28 29 30 32 36 41 50 51 54 59 69 71 75 93 1200 01 05 08 09 10 12 13 16 21 39 43 48 52 69 71 72 73 94 95 96 1300 01 05 06 07 09 12 13 15 69 72 73 81 82 84 90 91 95 98 99 1400 01 02 03 04 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 50 51 53 54 56 57 59 61 62 63 64 65 66 67 83 95 96 97 98 99 1501, 02 03 04 35 37 38 40 46 47 48 58 63 64 76.

బి. ఎస్సి ప్రథమపరీక్ష

ఇంగ్లీషులో నెగ్గిన వారు: 3 4 5 10 11 14 15 17 20 21 23 24 25 27 29 32 34 37 38 64 66 68 69 71 77 78 87 88 90 91 94 95 99 101 03 04 05 09 10 11 12 15 18 19 20 21 22 24 25 26 27 28 33 39 55 57 61 63 66 67 68 69 72 79 80 81 83 84 86 88 89 91 92 94 96 98 99 200, 01 03 08 12 16 27 28 30 34 36 38 50 51 52 55 56 62 64 73 75 76 77 78 80 84 85 90 91 92 93 98 300, 01 07 08 09 14 15 26 28 32 34 35 37 39 41 42 44 45 48 50 65 66 68 70 71 76 78 79 83 84 403, 04 05 07 08 09 13 27 35 36 37 38 39 52 53 54 55 56 58 61 65 68 72 75 80 83 84 85 92 93 94 97.

సెకండ్ లాంగ్వేజిలో నెగ్గినవారు: 9 11 12 14 15 16 23 24 44 54 65 66 67 81 88 89 93 96 98 99 100, 01 03 04 07 40 42 43 55 57 58 59 60 79 80 81 84 86 88 89 90 220 21 22 23 27 29 30 31 34 35 38 41 44 45 57 63 65 67 70 94 99 30: 03 55 56 57 58 60 61 62 63 64 73 75 85 86 87 411 15 25 28 29 30 31 33 39 40 58 59 60 62 64 68 98.

బి. కాం. ప్రథమపరీక్ష

ఇంగ్లీషులో నెగ్గినవారు: 507 8 9 16 20 25 35 41 45 46 47 59 62 64 69 75 77 80 83 84 85 88 89 90 95 96 97 98 609 10 11 12 13 14 18 20 25 29 32 34 39 60 79 87 88 90 91 96 98 701 3 10 12 13 22 24 25 27 31 32 34 42 43 47 51 52 53 54 58 59 60 65 67 68 75 76 78 83 85 86 87 90 91 92 98 99 801 7 24 33 36 37 38 45 47 52 53 56

రేడియో కార్యక్రమము

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

4 డిసెంబరు శుక్రవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.కె), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె.వా. 7-15 ఆర్. జానకీదేవి 7-40 గాంధీచర్చ (విజయవాడ నుండి రిలే) 8-00 ఆం.వా, 8-15 హిం. వా, 8-30 వసంత్ సింగోజ్సే భజన్ (ఎ.కె), 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే) 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1-30 అంబాదాస్ ఆధ్వర్యంలో 1-50 తె. వా, 2-00 హైదరాబాద్ రిలే 2-10 ఉ.వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2 (తరువాయి)

3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, (విజయవాడ నుండి రిలే) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సంగీత రూపకం 6-45 ప్రసార సమ్ (ఎ.కె), 7-00 తె. వా, 7-15 గాంధీ చర్చ (ఉర్దూ) 7-30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్ మద్రాస్ నుండి రిలే 9-00 ఆం. వా, 9-15 ఉ.వా, 9-30 పాశ్చాత్య సంగీతము (ఢిల్లీనుండి రిలే) 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 పి. కుప్పుస్వామి: పయోలిన్ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వీణ: నిలయవిద్వాంసుడు 2-20 ఆర్. జానకీదేవి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2 (తరువాయి)

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థులకార్యక్రమము, గ్రామలక్ష్మి, రంగుల రాట్నం, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఏ పాపా లేమిటి? ప్రాజెక్టుకథ, 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం.వా, 9-15 భక్తిమకరంద్ (ఎ. కె), 9-30 "ఆరోపణ" నాటిక రచన: ఆరవి 9-45 ఆశాలతాకులకర్ణి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-15 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని: హైదరాబాద్ నుండి రిలే 7-00 తె.వా, 7-15 ఆర్. జానకీదేవి హైదరాబాదు నుండి రిలే 7-40 గాంధీచర్చ, 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, ఫిల్మ్‌పాటలు, అడగండి చెబుతాము, స్వగతాలు 1-00 ద్వారంభావనారాయణరావు 1-30 టి. పి. సుబ్రహ్మణ్యంపిళ్ళై: నాదస్వరం (కి), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

8-30 సేనువు: నిలయ విద్వాంసుడు 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, మనదేశ పురోగమనము: బెంటింగ్ పద్యసంగం, హిందీ పాఠము పాఠశాలల నుండి వచ్చిన వార్తలు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆం.వా, 9-15 వీణ

ఉత్తమ విద్యావిషయక చిత్రానికి, రచనకుకూడా బహుమానాలు

ఈ యేడాదినుండి ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెం 1

ఉత్తమ చలనచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి లోగడ బహుమతులకు తోడుగా మరి రెండు బహుమతులను యివ్వడానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని సమాచార మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

ఇదివరకటినుంచీ యిస్తున్న బహుమతులకు తోడుగా యికనుంచి ఉత్తమ విద్యా విషయక చిత్ర నిర్మాతకు రాష్ట్రపతి బంగారు పతకమునూ, నాలుగువేల రూపాయల నగదు బహుమానమునూ, దాని దర్శకునకు ఒక వెయ్యి రూపాయల నగదు బహుమానమునూ, ఉత్తమ ఫిల్మ్స్ స్క్రిప్టునకు రాష్ట్రపతి రజత పతకమునూ యిస్తారు. ఈ పోటీలో ద్వితీయ, తృతీయ స్థానాలకు చేరుకున్న వాటికి అఖిలభారత యోగ్యతా 'పత్రాల బహూకరిస్తారు: ఈ బహుమానాలకు అర్హమైన వాటిని -1960 మార్చిలో యెంపికుంటారు.

కేవలం భారతీయ నిర్మాతలచే భారతదేశంలో తయారైనవి మాత్రమే పోటీకి స్వీకరించబడతాయి. 1959 జనవరినుంచి డిసెంబరులోగా మాత్రమే యివి నిర్మించబడి వుండాలి. విద్యా విషయక చలనచిత్రాలకు సంబంధించినంతవరకూ పోటీ 16 మిల్లీ మీటర్ల ఫిల్ములకు మాత్రమే పరిమితం చేయబడింది. ఎనిమిది వేల అడుగులకు మించిన పొడవుగల 35 మిల్లీ మీటర్ల ఫిల్ములను బాలల చిత్రాలుగా అంగీకరించరు. 16 మిల్లీమీటర్ల ఫిల్ము అయితే 3,200 అడుగులు.

హిందీ, గుజరాతీ, ఉర్దూ, హిందూస్థానీ, మరాఠీ, పంజాబీ, సింధీ, ఇంగ్లీషులోని ఫీచర్ చిత్రాలు బొంబాయిలోను బెంగాలీ, అస్సామీ, ఒరియా భాషలలోనివి కలకత్తాలోనూ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం మద్రాసులోనూ ఉన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెన్సార్ ప్రాంతీయ ఉద్యోగ కార్యాలయంలో నిర్మాత గానీ, ఆయన అనుమతిపొందిన మరొకరుగానీ ప్రతిచిత్రానికీ ఒక్కొక్క జతవంతున పోటీ దరఖాస్తు ఫారాలను 1960 జనవరి 7 వ తేదీలోగా రుసుము ఏమీ చెల్లించ నవసరంలేకుండా దాఖలు చేయవచ్చును. డాక్యుమెంటరీ చిత్రాలూ, విద్యా విషయక చిత్రాలకూ సంబంధించిన దరఖాస్తులను బొంబాయిలోని ప్రాంతీయ అధికారికి దాఖలుచేయాలి.

చిత్రం పేరు, వెడల్పూ, భాష, పొడుగూ, నిర్మాతపేరు, దర్శకుని పేరు, సెన్సారు సర్టిఫికేటు తేదీ, నెంబరు. చిత్రం విడుదలయిన తేదీ, వగైరా వివరాలన్నింటితో దరఖాస్తును నిర్ణీత ఫారంపై నింపి దాఖలు చేయాలి. ఇందుకు సంబంధించిన వివరాలన్నీ ఆయా ప్రాంతీయ శాఖాధికారులవద్ద లభింపగలవు. డబ్బింగు చిత్రాలూ, మరొక చిత్రాన్ననుసరించి తయారుచేసిన చిత్రాలూ యీ పోటీకి స్వీకరించబడవు. అఖిల భారత బహుమానం పొందిన ఫీచర్ చిత్రానికి ప్రాంతీయ బహుమానం ఇవ్వబడదు.

విమాన ప్రమాదంలో 24 గురి మృతి

మాంటూల్ వెలాన్ (పెన్సిల్వేనియా), డిసెం 2

అలెగ్నీ ఏర్ లైన్స్‌కు చెందిన మార్టిన్ ఏర్ లైనర్ ఒకటి నిన్న మంచు తుఫానులో చిక్కుకొని ఒక కొండకు ఢీకొన్న ప్రమాదములో అందులో ఉన్న 25 మందిలో 24 గురు చనిపోయారు. విమానం ఒక్క తోక భాగం మినహా అంతా పూర్తిగా మసి అయిపోయింది.

రాగప్రస్తారము: వాద్యబృందం 9-30 "ఆరోపణ" నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-45 ద్వారం భావనారాయణరావు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విద్యాసంస్థలలో క్రీడారంగాభివృద్ధి కృషి

ఈ సంవత్సరంలో రూ. 10 లక్షుల కేటాయింపు

న్యూఢిల్లీ, డిసెం 2

అఖిలభారత క్రీడామండలి పదకొండవ సమావేశం గత వారంలో యిక్కడ మండలి అధ్యక్షులు మహారాజ్ శ్రీ దిలీప్‌సింగ్‌జీ అధ్యక్షతన జరిగింది.

ఈ సంవత్సరంలో ఆటస్థలాలను యేర్పాటు చేసేందుకు విద్యాసంస్థలకు గ్రాంటులు మంజూరు చేసేందుకుగాను అఖిలభారత క్రీడామండలి యింతకు ముందుచేసిన సిఫార్సు ప్రకారం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు రూ. 9 లక్షలు కేటాయించిందని యీ మండలికి తెలియజేయబడింది. ఇందుకోసమే కెంద్ర పాలిత ప్రాంతాలకు రూ. 1 లక్షకేటాయించబడింది,

భారత క్రికెటు కంట్రోలుబోర్డు వ్యవహారాలను పరిశీలించడానికి నియమించబడిన దర్యాప్తు సంఘం నివేదికను యీ మండలి పరిశీలించింది. ఆ బోర్డు అభిప్రాయాలకోసం ఆ నివేదికను వారికి పంపాలని నిర్ణయించింది. ఆ బోర్డు సమాధానం యీ మండలి వచ్చే సమావేశంలో చర్చకు వస్తుంది.

1957-58 లోనూ, 1958-59 లోనూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర క్రీడా మండలి నిర్వహించిన శిక్షణ శిబిరాల ఖర్చులుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి రూ. 52,800 గ్రాంటు యివ్వాలనీ, 1959 ఆగస్టు, సెప్టెంబరు నెలలలో హాకీ శిక్షణ శిబిరాన్ని యేర్పాటు చేయడానికి అయిన ఖర్చులకుగాను భారత హాకీ సంస్థలకు రూ. 11,800ల గ్రాంటు యివ్వాలనీ భారతపోలో సంస్థకు రూ. 5 వేల గ్రాంటు యివ్వాలనీ, గ్రామ ప్రాంతాలలో ఆటలను ప్రోత్సహించడానికి నమూనా పథకం నిర్వహణకుగాను రాష్ట్ర ప్రభుత్వాలకు రూ. 2 లక్షలు పంపిణీ చేయాలనీ ఈ మండలి సిఫార్సు చేసింది.

క్రీడారంగానికి ద్వితీయ పంచవార్షికలో మొదట్లో రూ. 2 కోట్లు కేటాయించగా, దానిని తరువాత రూ. 1 కోటికి, ఆ తరువాత రూ. 70 లక్షలకు తగ్గించడం జరిగిందనీ, అందువల్ల యిప్పుడు కనీసం అదనంగా రూ. 50 లక్షలైనా కేటాయించాలనీ యీ మండలి సిఫార్సు చేసింది.

ఇరిగేషను ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతం

పూర్వ విస్తరణ బ్లాకుల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 2

పెద్దరకం, మధ్యతరహా ఇరిగేషను ప్రాజెక్టుల క్రిందకు లేదలచిన ప్రాంతం అంతటా, పూర్వవిస్తరణ బ్లాకులను ఏర్పాటు చేయాలని కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖవారు రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసిన ఒక సర్క్యులరులో ఉద్ఘాటించారు.

ఇలాచేస్తే, నీటి పారుదల సౌకర్యాలు లభించడానికిముందు ఒక సంవత్సరంపాటు ఆ ప్రాంతాలు అన్నివ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ప్రయోజనాన్ని పొందడానికి వీలు అవుతుందని పేర్కొనబడింది. అధికోత్పత్తి ప్రధాన లక్ష్యం కాబట్టి, ఇరిగేషను సౌకర్యాలు లేదా సక్రమమైన వర్షపాతంఉండి, క్రియాతరంగా కృషి చేస్తే ఎక్కడ ఎక్కువ ఫలితాలు లభిస్తాయో అటువంటి ప్రాంతాలలో బ్లాకులను ఏర్పాటు చేయాలని సమాజ వికాస కార్యక్రమాధికారులు మొదట్నుంచీ హెచ్చరిక చేస్తున్నారు.

గుంటకోడూరు ఇనామ్ ఎస్టేటు

హైదరాబాద్, డిసెం 2

కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా గుంటకోడూరు ఇనామ్ ఎస్టేటు విషయంలో 1364 వ ఫసలీ నుంచి 1367వ ఫసలీ వరకు ఇంటీరియం చెల్లింపుక్రింద రూ. 4,424 ల మొత్తాన్ని కృష్ణాజిల్లా జడ్జి, ఎస్టేట్లరద్దుట్రిబ్యునల్ వద్దప్రతిపాదన పథకాన 1959 అక్టోబరు 24 వ తేదీన తాను దాఖలుచేసినట్లు సెటిల్మెంట్స్, సర్వే, ల్యాండ్ రికార్డ్సు డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

శిఖరాగ్ర చర్చలకు కృశ్చేవ్ సంసిద్ధత

మిగిలిన రాజ్యాలు ఒప్పుకొనే ఏప్రదేశంలోగాని, ఏసమయంలోనైనా సరే

బుడాపెస్టు, డిసెంబరు 2

శిఖరాగ్ర సమావేశములో పాల్గొనే రాజ్యాలన్నీ ఆమోదించగల ప్రదేశానికైనా సరే ఏసమయంలోనైనా సరే తనువచ్చి శిఖరాగ్ర చర్చల్లో పాల్గొనగలనని రష్యాప్రధాని నికిటాకృశ్చేవ్ ప్రకటించాడు.

హంగెరీ కమ్యూనిస్టుపార్టీ 7వ మహాసభలో ఉపన్యసిస్తూ కృశ్చేవ్ శిఖరాగ్ర చర్చలు త్వరగా జరగాలన్న అభిప్రాయాన్ని రష్యా వదులుకున్నదని పడినపత్రికావార్తల్ని ఖండించి ఇతరరాజ్యాల అభిప్రాయాల్ని కూడ గమనించదలి అవసరమన్నాడు. శిఖరాగ్ర చర్చలకు ముందుగానే కొంతవరకూ అభిప్రాయాల అవగాహన జరుగాలన్న ఫ్రెంచి అధ్యక్షుడు ఛార్లెస్ డిగాల్ ప్రకటనలో అర్థంలేక పోలేదనీ జర్మనీ సమస్య శాంతియుత పరిష్కారానికి ఏవిధానాన్ని ప్రయత్నించడానికైనా రష్యా సిద్ధమేననీ కృశ్చేవ్ తెలిపాడు.

హంగెరీలో సోషలిజాన్ని అణచివేయడానికి సామ్రాజ్యవాద శక్తులు కావించిన ప్రయత్నాలన్నీ విఫలమైనట్లు ఆయన పేర్కొన్నారు.

22370 మైళ్ళ ఐక్ ప్రపంచయాత్ర

నేడే వాషింగ్‌టన్ నుండి ప్రయాణం

వాషింగ్‌టన్, డిసెంబరు 2

ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ డిసెంబరులో జరుపనున్న ప్రపంచ సౌహార్ద యాత్రలో టునీసియా అధ్యక్షుడు హబీబ్ బార్‌గ్యిబాను, ఇంతకుముందు ప్రకటించినట్లు నౌకలో కాక టూనిస్‌లోనే డిసెంబరు 17వ తేదీన కలుసుకుంటాడు.

రేపు గురువారంనాడు ప్రెసిడెంటు ప్రారంభించనున్న పదకొండు దేశాల పర్యటనలో మొదట అనుకున్నట్లు మొరాకోరాజు మహమ్మద్‌ను రాబట్‌లోకాక కాసబ్లాంకాలో కలుసుకోవచ్చునని తెలుస్తున్నది. సోవియటు ప్రధాని కృశ్చేవ్‌తో జరిపే అధినాయక సమావేశపు ఏర్పాట్లను గురించి ప్యారిస్‌లో మిత్ర రాజ్యాల అధినేతలతో సమాలోచనలు జరిపిన అనంతరం డిసెంబరు 22వ తేదీన ప్రెసిడెంట్ మొరాకో రాజును కలుస్తారు.

ప్రెసిడెంటు తన ఈ పర్యటనలో 30 ప్రసంగాలు చేస్తారని అనుకుంటున్నారు. భారత పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో డిసెంబరు 10వ తేదీన శ్రీ ఐసెన్‌హోవర్ ప్రసంగిస్తారు.

ప్రెసిడెంటు ప్రయాణంచేసే జెట్ విమానం మొదట ప్రకటించినట్లు రాత్రి 10-30 గంటలకు కాక గురువారం రాత్రి 8-00గంటలకు (వాషింగ్టన్ కాలమానం) బయలుదేరి ఇంధనం నింపుకోటానికి గేండర్ (న్యూఫౌండ్‌లాండ్)లోగాక లేబ్రాడర్‌లోని గూస్‌బే వైమానికదళ కేంద్రములో ఆగుతుంది.

ప్రెసిడెంటు తన ఈపర్యటన ముగించుకొని డిసెంబరు 22వ తేదీన వాషింగటన్ చేరటంతో ఆయన 22,370 మైళ్ళ ప్రయాణం చేసినట్లవుతుంది. ఇందులో 1500 మైళ్ళు అమెరికన్ యుద్ధనౌక డిమొయిన్‌లో ప్రయాణం చేస్తారు. ప్రెసిడెంటుడిసెంబరు15వ తేదీన విశ్రాంతి నిమిత్తం పారిస్సు చేరిన తరువాత ఈఫెల్‌కోటలో ప్రయాణం ప్రారంభించి దారిలో ట్యూనిస్‌లో ఆగి, డిసెంబరు 18వ తేదీకి టౌలాన్ (ఫ్రాన్స్) చేరుకుంటారు. తర్వాత ప్రెసిడెంటు హెలికాప్టర్, కారు, రైలుల్లో ప్రయాణం చేస్తారు.

ఖయిదీల పరారీ

హైదరాబాదు, డిసెం 2

అనంతపురం జిల్లా పెనుగొండ సబ్ జైలునుంచి నలుగురు ఖయిదీలు 1959 నవంబరు 29వ తేదీరాత్రి జైలుగోడకు రన్నముపేసి పరారుఅయినట్లు తెలుస్తున్నది. విచారణ జరుగుతున్నది.

1958 వ సం. పు హైదరాబాదు భూ విభజన నిరోధక, కమతాల ఏకీకరణ ఆంధ్రప్రదేశ్ విస్తరణ, సవరణ బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలక్టు కమిటీ వారు 10-12-1959 తేదీన జరుపవలసిన సిద్దిపేట పర్యటన కార్యక్రమం శాసనసభ సమావేశాల కారణంగా రద్దు పరచబడింది.

స్వాతంత్ర్య యుగ దశా ప్రగతిలో జిల్లాపరిషత్తులు గర్వదాయకమయినవి

మహబూబ్‌నగర్ పరిషత్తును ప్రారంభిస్తూ హోంమంత్రి ప్రసంగం

మహబూబ్‌నగర్, డిసెంబరు 2

"పరపాలననుండివిముక్తమైనక్షణం నుండీ స్వాతంత్ర్య యుగంలో ఒకదశ ప్రారంభమయింది. కమ్యూనిటీ ప్రాజెక్టుల్ని ప్రారంభించడంతో రెండో దశ మొదలయింది. దారిద్ర్యం, అనారోగ్యం, అజ్ఞానాలను నిర్మూలించడానికి ఉద్దేశించబడుతున్న యీ స్వాతంత్ర్య యుగదశా ప్రగతిలో జిల్లా పరిషత్తులు ప్రారంభంకావడం గర్వంగా పేర్కొనదగిన అంశం" అని రాష్ట్రహోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు నిన్న మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. ప్రజా ప్రణాళికలద్వారా లభించే మేలును పూర్తిగా ప్రజలనుభవించాలని ఆయన కోరారు.

సమాజాభివృద్ధికార్యక్రమంఅంతిమ లక్ష్యం గ్రామ రిపబ్లిక్, స్వయం పరిపాలనల ఏర్పాటేననీ గ్రామపంచాయతులు మనదేశానికి నూతనం కాదనీ శ్రీ నరసింగరావు పేర్కొన్నారు.

అనైక్యత, దురాక్రమణకన్నఘోరమయిన విషయమంటూ శ్రీ నరసింగరావు జిల్లా పరిషత్తు అధ్యక్షు ఉపాధ్యక్షులకు బహుళమయినబాధ్యతలున్నాయన్నారు. అధికారులు అనధికారుల సహకారం అవసరమని ఆయన ఉద్బోధించారు.

కలెక్టరేటులో జిల్లా పరిషత్తు ప్రారంభోత్సవ సందర్భంగా హాజరైన వందలాది విద్యార్థులనుద్దేశించిప్రసంగిస్తూ శ్రీ నరసింగరావు విద్యార్థులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి భారతదేశపు పత్రోరులుగా తయారు కావాలని కోరారు. ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించినప్పుడు హర్షధ్వానాలు చెలరేగాయి.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి యీ శతాబ్ద పు మేధావి మహాత్ముడు కన్నకలలు నిజమవుతున్నాయన్నారు. మునుపు అధికారుల చేతుల్లోఉన్న అధికారంఇప్పుడు జిల్లా పరిషత్తులకు మారడంతో ప్రతి పరిషత్తు సభ్యునికీ బాధ్యత పెరిగిందని ఆయన హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ బి. వెంకటరత్నం మంత్రి శ్రీ నరసింగరావును శాంతిమూర్తి అని పేర్కొన్నారు. శ్రీ పి. హనుమంతరావు (ఎం.పి) ప్రసంగిస్తూ పరిషత్తులో ఐక్యతను పరిపోషించాలనీ గ్రామాల్లో దారిద్ర్యాన్ని నిర్మూలించాలనీ కోరారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి (ఎం.ఎల్.ఏ) ప్రసంగిస్తూ దేశ ఆర్థిక స్థాయికి వెన్నెముక, ప్రాతిపదిక గ్రామం కావున యీ గ్రామరాజ్యపథకాన్ని స్వయం పరిపాలనా చాతుర్యంతో ప్రజలు విజయవంతం చేయాలని ఉద్బోధించారు. మహబూబ్‌నగర్ జిల్లా అన్ని జిల్లాలకూ నమూనాగా నిలవాలని ఆయన కాంక్షించారు.

శ్రీ ఏగూరు చిన్నప్ప (ఎం.ఎల్.ఏ) జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సిద్ధిలింగప్ప, వకీలుహనసలిమిర్జాలుకూడా ప్రసంగించారు. జిల్లా కాంగ్రెసుకార్యదర్శి హమీద్ ఖాన్ కవితవినిపించారు.

జిల్లా పరిషత్తు కార్యదర్శి, శ్రీ పి. రాజగోపాలరావు ధన్యవాదాలర్పించారు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీకి ఏర్పాట్లు

వచ్చే సంవత్సరం మార్చినాటికి పూర్తికాగలవట

హైదరాబాద్, డిసెంబర్ 2

ఆంధ్ర ప్రదేశ్‌లో రు. 25 కోట్లతో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పే విషయమై ప్రారంభ ఏర్పాట్లన్నీ వచ్చే సంవత్సరం మార్చి నాటికి పూర్తవుతాయి. వచ్చేసంవత్సరం మధ్యలో యంత్రాల్ని నెలకొల్పడం జరుగుతుంది. కొన్ని నూరెంలోగా యీ ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుంది.

వివిధ యంత్ర విభాగాల పురమాయింపు యిప్పుడు జరుగుతున్నదని ఒక అధికార ప్రతినిధి అన్నారు. ఆ ఫ్యాక్టరీలో వివిధ యంత్ర విభాగాల్ని నెలకొల్పేపని 1960జూన్‌లో ప్రారంభమయ్యేటందుకుగాను ఫిబ్రవరిమధ్యలో పరికరాలకు టెండర్లు కోరాలని సంకల్పించబడింది.

వాణిజ్య వ్యాపారాలు

మెర్స్ కల్వసూర్యనారాయణ

మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెం 2

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు బియ్యం	55-0-0 56-0-0
నెంబర్లు కొ॥	56-0-0 58-0-0
సాంబర్లు పా॥	72-0-0 74-0-0
కొత్తసాంబర్లు	61-0-0 63-0-0
నూకలు	38-0-0 47-0-0
వరంగల్ సాం. పా॥	84-0-0 85-0-0
కందులుపెద్దవి కొ॥	50-0-0 51-0-0
కందులుచిన్నవి కొ॥	40-0-0 42-0-0
మినుములు	48-0-0 51-0-0
సెనగలు	40-0-0 41-0-0
బెల్లం	68-0-0 70-0-0
పెసళ్ళు కొ॥	47-0-0 48-0-0
తెల్లజొన్నలు	51-0-0 53-0-0
పచ్చజొన్నలు	38-0-0 39-0-0
మిరపకాయలు	280-0-0 300-0-0
పసుపు	110-0-0 120-0-0
ఉల్లిగడ్డ	18-0-0 26-0-0
చింతపండు కొ॥	165-0-0 200-0-0
నల్లవులువలు	29-0-0 30-0-0
తెల్లనువ్వులు	96-0-0 102-0-0
సజ్జలు	37-0-0 42-0-0
పెద్ద కందిపప్పు	75-0-0 80-8-0
చిన్న కందిపప్పు	60-0-0 70-0-0
సెనగపప్పు	49-0-0 50-0-0
పెసరపప్పు	68-0-0 70-0-0
మినుపప్పు	70-0-0 71-0-0
అదుదాలు	
లంకపిండి	57-0-0 58-0-0
ఇలాతికాయ చి॥	60-0-0 65-0-0
యెర్రి నువ్వులు	92-0-0 92-8-0
యెర్ర బొబ్బర్లు	

(12 శేర్ల మణుగు

అల్లం	
యెల్లిగడ్డ	9-0-0 13-0-0
పల్కునూనె	16-9-0 16-10-0
అలుగడ్డలు	4-0-0 4-8-0

వెండి,బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, డిసెం 2

బంగారం	123-12-0
అశోక్ చిపు	124-0-0
సవరను	81-0-0
వెండి (తు॥ 100 కి)	207-0-0
తు 1 కి రు.	2-1-6

4వ సంయుక్త వారము

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యవతి

దర్శకుడు:- తాపీచాణక్య.

సంగీతం: వేణు.

(సారథి స్టుడియో హైద్రాబాద్‌లో రయారు చేయబడినది)

తా॥ సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, బాలయ్య.

దీపక్ మహల్

హైదరాబాద్.

ప్యారడైజ్

(ఏర్ కండిషన్డు) సికింద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్

వరంగల్.

నవయుగ విడుదల.

(Trupix)

1960 ఆఖరులోగా పశ్చిమ గోదావరిజిల్లాలో బస్సురూట్ల జాతీయకరణ

300 కొత్త బస్సులకు ఆర్డర్; గుంటూరుజిల్లాలో కొన్ని రూట్లుకూడా

హైద్రాబాద్, డిసెంబర్ 2

1960 అంతంలోగా దశలవారీగా పశ్చిమ గోదావరిజిల్లాలోని అన్నిరూట్లను, గుంటూరు జిల్లాలోని కొన్నిరూట్లను జాతీయం చేయడానికి రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్ణయించింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో బస్సు రూట్ల జాతీయకరణ కార్యక్రమం భాగాలుగా విభజింపబడింది. ఈ 77 విభాగాలు ఆయారూట్లకు సంబంధించి 7 స్కీములుగా రూపొందించబడ్డాయి. వీటిని 1960 ఏప్రిల్ నుండి డిసెంబరు ఆఖరులోగా నెలకొక్కటి చొప్పున అమలు జరుపుతారని ఆర్. టి. సి. ప్రతినిధి ఒకరు చెప్పారు.

పశ్చిమగోదావరి జిల్లాలో రూట్లను జాతీయం చేయడానికి 250 కొత్త బస్సులు అవసరమౌతాయట. కార్పొరేషన్‌వారు 300 కొత్త బస్సులు తెప్పించదలిచారు. ఒక్కొక్క బస్సు ఖరీదు 50వేలు ఉంటుందట.

కృష్ణకవి (శ్రీ) కాజ రాధాకృష్ణ శాస్త్రి) రచనలు ప్రారంభించి 35 సంవత్సరాలుగడిచినా, వారిరచన ప్రప్రథమంగా గ్రంథరూపాన్ని పొంది, తెలుగులకందింది, 16-12-1934 వ కనుక వచ్చే 16వ తేదీతో వారిప్రథమ రచన ప్రచురితమై పాతికేళ్ళు నిండుతున్న సందర్భంలో వారిమధురసాహితికి రజతోత్సవంచేయాలని సంకల్పించి కృష్ణ కవిశారజతోత్సవసంఘం ఒకటి శ్రీ శిర్నాం సత్యనారాయణ గుప్త, (మేయర్, సికిందరాబాదు) అధ్యక్షులుగా శ్రీ జూలూరు పి రేశలింగం గుప్త, (అధ్యక్షులు, స్వతంత్ర పార్టీ, సికింద్రాబాదు శాఖ.) ఉపాధ్యక్షులుగా ఏర్పడింది.

3వ దిగ్విజయ వారం!

పద్మినీ పిక్చర్స్ వారి

* సెబాష్ పిల్లా! *

సాగర్ మనోహర్ రామా

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటల సమయాలు: 6-00, 9-30.

4-12-59 నుంచి: రాహత్- హైదరాబాద్

(Trupix) — విజయ రిలీజ్ —

10 వ సంయుక్త వారం!

ఈగల్ ఫిల్మ్స్

* ఉజాలా *

తా॥ మాలాసిన్హా, షమ్మీకపూర్.

రాయల్ అలంకార్ లక్ష్మి

హైద్రాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

ఆటల సమయాలు: 6-30, 9-30 గం॥

(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

ముచ్చటైన 4వ వారం!

పద్మినీ పిక్చర్స్ వారి

స్కూల్ మాస్టర్ (హిందీ)

(గేవాకలర్ పిల్లలచే రామాయణ్ బ్యాలెట్)

అశోక్ - హైద్రాబాదు. స్టేట్ - ఔరంగాబాదు.

ఆటల సమయాలు: 6-30, 9-30 గం॥

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

16 వ సంయుక్త వారము

శ్రీ వేంకటరమణా ఫిల్మ్స్ వారి

బాలనాగమ్మ

తా॥ అంజలి, రాజసులోచన, ఎన్. టి. రామారావు, సూర్యకళ, రేలంగి, ఎస్. వి. రంగారావు.

రీగల్ - హైద్రాబాదు.

ఆటల సమయములు: 6-00; 9-30 గం॥

శ్రీ కృష్ణాటాకీస్ & రమేష్

సూర్యాపేట్ నిజామాబాదు.

6 వ వారము

నగీనా ఫిలిమ్సువారి సట్టా బజార్

తా॥ మీనాకుమారి, బాల్‌రాజ్ సహాని, జానీవాకర్,

దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతము: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

లిబర్టీ- హైద్రాబాద్.

ఆటలు: 6-30 మరియు 9-30,

(Nima) ఎస్. వి. పిక్చర్స్ విడుదల.

7 వ మహత్తర వారం

సాహితీ ఆర్టు ప్రొడక్షన్స్

బండరాముడు

(తెలుగు)

చిత్రి-సికింద్రాబాదు. ప్రభాత్-నిజామాబాదు.

4-12-59 నుండి: సెలక్టు - బొల్లారం.

తదుపరిమార్పు: రీగల్ - హైద్రాబాద్. రాహత్ - హైద్రాబాద్.

భారత్ - మహబూబ్‌నగర్,

(Nima) పూర్ణ విడుదల

తదుపరిమార్పు:

చిత్రా టాకీస్ - సికింద్రాబాదు.

ఫాస్ట్ ప్రొడక్షన్స్

* మనోరమ *

(తెలుగు)

తా॥ కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాం

5-12-59 శనివారము 2-30 నుండి విడుదల

ఈ సంవత్సరము మరియు అద్భుతము ఆకర్షణీయము సాంఘిక చిత్రము.

విఠల్ ప్రొడక్షన్సు

పెళ్ళి మీద పెళ్ళి

[తెలుగు]

తా: కృష్ణకుమారి, రమణమూర్తి, రమణారెడ్డి, చలం, మైనాకుమారి, మిక్కిలినేని, ఏ. వి. సుబ్బారావు, పెరుమాళ్లు, రమాదేవి, తదితరులు.

దర్శకత్వం: విఠలాచార్య.

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

మరియు మార్కండేయ - పరంగల్.

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

రేపు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

తన గయ్యాళి తనంతో భర్త జీవితాన్ని నరకసదృశంచేసింది చాలక, పచ్చని పొరుగింటి సంసారంలో చిచ్చుపెట్టి, పడుచు జంటను వేరుచేసి వారి జీవితాన్ని భీభత్సపంచేసిన పరమ గయ్యాళి హృదయంలో పరివర్తనతెచ్చి ప్రేక్షకులను రంజింపచేసే రసవత్తర సాంఘిక చిత్రం!!!!

ఎమ్. ఎ. వి. పిక్చర్స్:

అలు మగలు

(తెలుగు)

తా: జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

దర్శకత్వం: కృష్ణారావు. సంగీతం: కె. వి. మహాదేవన్. మాటలు, పాటలు: ఆత్రేయ.

ఒకే ప్రాయం:

కమల్ హైద్రాబాదు. చిత్రా సికింద్రాబాదు.

మరియు రామా - నల్గొండ.

(Trupix) —ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N Nartham Reddy M.A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika printing Press Hyderabad (AP)

సంక్షిప్తవార్తలు

గోవా విధానం మారదు

న్యూఢిల్లీ, డిసెం 2: భారత ప్రభుత్వ ప్రస్తుత గోవా విధానం ఇప్పట్లో మారదని విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ చెప్పారు.

అంతర్జాతీయ బ్యాంక్

లండన్, డిసెం 2. పరిస్థితులు అనుకూలించగానే ఎక్కువ డబ్బుకోరకు అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంక్ లండన్ మార్కెట్‌కు వస్తుందని అంతర్జాతీయ బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ బ్లాక్ అన్నారు. లండన్ మార్కెట్ లోగడ అంతర్జాతీయ బ్యాంక్‌కు 1కోటిపౌండ్లను యిచ్చిందన్నారు.

ఫ్రాన్సులో ఉద్యోగుల సమ్మె

ప్యారిస్, డిసెం 2: ఫ్రాన్సులో 10 లక్షల మంది సివిల్ ఉద్యోగులు 24 గంటల సమ్మెను ప్రారంభించడముతో నేడు ఫ్రెంచి పౌరులకు ఉత్తరాల బట్వాడా జరగలేదు. విమాన యానంకూడ నిలిచిపోయింది. తమకు "జీవించడానికి సరిపడే వేతనం" కావాలంటూ ఫ్రెంచి ఉద్యోగులు యీసమ్మె ప్రారంభించారు.

బ్యాంకింగ్ పరిశ్రమ వివాదం

న్యూఢిల్లీ, డిసెం 2. కేంద్రకార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ బ్యాంక్ ఉద్యోగుల జీతాల హెచ్చింపు, సర్వీసు పరిస్థితులకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి మరో త్రైపాక్షిక సమావేశం జరిగే అవకాశం ఏమీలేదని చెప్పారు. ఈ విషయమై ఏమి చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

చక్కెర ఫ్యాక్టరీ యంత్రాలు

చక్కెర ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాల్ని తయారు చేయడంలో దేశం చాల అభివృద్ధిని సాధించినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయిషా నేడు లోకసభలో చెప్పారు. 1961-62 నాటికి భారతీయ ఉత్పత్తిదార్లు ఏడాదికి 14 చక్కెర ఫ్యాక్టరీ యంత్రాల్ని సరఫరా చేయగలరన్నారు.

కొట్లాటలో నల్గురి మృతి

అకోలా, డిసెం 2: ఇక్కడికి 30 మైళ్ళదూరంలోగల షేలుబజార్‌లో భూమి సంబంధమైన కొట్లాటలో నల్గురు చనిపోవడం, 8 మంది గాయపడటం జరిగింది. పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు.

కొత్త పత్రికలుగా గుర్తింపు

న్యూఢిల్లీ, డిసెం 2. ముద్రాపకుడు లేక ప్రచురణకర్త సూర్పుకు కొత్తగా డిక్లరేషన్ పొందగోరే వార్తాపత్రికలు కొత్తపత్రికలుగా పరిగణించబడవని రేడియో సమాచార మంత్రి డా॥ బి.వి. కేస్కార్ నేడు లోకసభలో వివరించారు.

కైలాస్ యాత్రికుల యిబ్బందులు

ట్రాన్సుపోర్టు, విశ్రాంతిగృహసౌకర్యాలలో సాధారణ యిబ్బందులు మినహా కైలాస్, మానసరోవరాలకు వెళ్ళే యాత్రికులకు పరిస్థితి మైనా యిబ్బందులేవీ ఉండవని విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో చెప్పారు. గత అక్టోబరు చివరి సాంతమువరకూ దాదాపు మంది భారతీయ యాత్రికులు ఆ ప్రదేశాలకు వెళ్ళారన్నారు. ఒక యాత్రికుడు మలేరియా నివారణ మందుల్ని వేసుకొని వెళ్ళాడనీ, అది విషమించి చనిపోవడము భావించదగిన విషయమని వైద్యులు భావించడము వలన అతడు యిబ్బందులకు గురిఅయినాడనీ పరిధానిచెప్పారు అన్నారు.

సర్మాలజ్లాక్ ఉపాధ్యాయసమితి ఎన్నికలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 2

సర్మాలజ్లాక్ ప్రభుత్వోపాధ్యాయ సంఘం ఎన్నికలు ఎల్లారెడ్డిపేట మాధ్యమిక పాఠశాలలో శ్రీ బి.అచ్యుతరాజు (రిటర్నింగ్ ఆఫీసర్) అధ్యక్షతన జరిగినవి. కార్యనిర్వాహకవర్గమునకు ఈ క్రింది ఉపాధ్యాయులు పోటీలేకుండా ఎన్నుకోబడినారు:

అధ్యక్షులు బి. వెంకటనర్సయ్య (ముస్తాబాద) ఉపాధ్యక్షులు టి. జగయ్య (కోనరావుపేట) కార్యదర్శి ఎన్. జల్పత్‌రావు (కిషన్‌దాస్‌పేట) సహాయ కార్యదర్శి జి. చంద్రమౌళి (ఎల్లారెడ్డిపేట) కోశాధికారి సి. పాండ్ శంకరయ్య (బొప్పాపురం) వివిధ యూనిట్లనుండి 10 మంది కార్యవర్గ సభ్యులు నామినేటు చేయబడినారు. శ్రీ తిరుపతిరెడ్డి (కరీంనగరం జిల్లా ఉపాధ్యాయసంఘ ఉపాధ్యక్షులు) నూతన కార్యవర్గానికి తమ అభినందనలు తెలుపుతూ జాతినిర్మాతగా ఉపాధ్యాయుడు తనవ్యక్తిత్వము కాపాడుకొనుటకు సంపూర్ణ బాధ్యత వహించాలన్నారు.

ఈపాఠశాలఅధ్వర్యమున నేపోషకుల సంఘం స్థాపించబడినది. సమావేశమునకు విద్యార్థుల పోషకులందరూ ఆహ్వానింపబడినారు. శ్రీ ఎన్. వెంకటరెడ్డి (సర్‌పంచ్) అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీయస్. శాస్త్రి (ప్ర. ఉ.) పోషకులసంఘ నియమావళిని సభికులకు వివరించారు. శ్రీ జి. చంద్రమౌళి విద్యార్థులయెడ పోషకుల కుండవలసిన బాధ్యతలను వివరిస్తూ పోషకుల సంఘ ఆవశ్యకతను వివరించారు. శ్రీయస్. రాజమల్లయ్య పోషకులకును, పాఠశాలకునుగల సంబంధమును వివరించారు. శ్రీ నరహరి స్వామి (నారాయణపురము) పాఠశాల పురోభివృద్ధికి అన్ని విధాల ప్రజాసహకారముండాలని ఉద్ఘాటించారు.

పోషకుల సంఘం అధ్యక్షులుగా కరీంనగరంజిల్లా డి. ఇ. ఓ, కార్యదర్శిగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యక్షులుగా ఎన్. వెంకటరెడ్డి (సర్‌పంచ్) సభ్యులుగా నరహరిస్వామి గంపరాజయ్య, రెవిన్యూ అధికారి ఎన్నికయ్యారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిశంబర్ 2	
ప్రారంభం	33. 05
ముగింపు	33.

పాఠకులకు

మా పత్రికలో వెలువడు ప్రకటనల నిజానిజములకు మేమే బాధ్యులమైనట్లు భావించి కొందరు వ్యక్తులు నిందారోపణ ఉత్తరములను మాకు వ్రాయుచున్నారు; ఇది సరియైన పద్ధతికాదు. ప్రకటనలను ప్రకటనదారుల పేరుతోసహా ప్రకటించుచున్నాము. వాటి విషయమై ప్రకటనదారులకు వ్రాయవలయును కానీ మాకు వ్రాసిన లాభములేదని గ్రహించగోరుచున్నాము.

మేనేజరు

గోలకొండ పత్రిక.

రేపు సా॥ 3-30 గం॥ విడుదల

మీనాకుమారి : మీ అభిమానతార నటించిన అద్భుత చిత్రము.

నటనా నైపుణ్యముతో ఇంపైన సంగీతముగల ఉత్తమగాథ.

పి. ఎన్. లరొయ్య సమర్పించు

జాగీర్

తా॥ ప్రేమ్‌నాథ్, ఉల్లాస్, కుల్దీప్ కౌర్, మహమూద్, మినోముంతాజ్.
సంగీతం: మదన్ మోహన్.
దర్శకత్వం: జగ్ మోహన్ మత్తు.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

న్యూ మదన్ - గుల్బర్గా.

(Trupix) శ్రీరామ్ పిక్చర్స్ విడుదల.

పింప్రీలోని హిందూస్థాన్ ఆంటీ బయాటిక్స్ లిమిటెడ్



ఎగువభాగంలో ఎడమవైపు బొమ్మ:- పింప్రీలోని హిందూస్థాన్ ఆంటీ బయాటిక్స్ ఫ్యాక్టరీ చిత్రములో చూడవచ్చు. ఎగువభాగములో కుడివైపు చిత్రం:- పెనిసిలిన్ ఫ్యాక్టరీలోని శుద్ధి; ఐసోలేషన్ యూనిటును చిత్రంలో చూడవచ్చును. దిగువభాగంలో ఎడమవైపు చిత్రం:- నాణ్యపు ఖాయిదా డిపార్టుమెంటులోని పరకాల యిక్కడ పెన్సిలీనును యింజక్షన్‌లు యిస్తే పశువుల శరీరంలో ఏ యే మార్పులు వచ్చేది పరిశీలిస్తారు. దిగువభాగంలో కుడివైపుచిత్రం:- ఫ్యాక్టరీలోని పాకింగ్ విభాగంలో తెల్లనిదుస్తులు ధరించి పనిచేస్తున్న బాలికలను చిత్రంలో చూడవచ్చును.

లేఖావళి

పరంగలునుండి నిజామాబాదుకు రైలు మార్గము

ఆర్యా!

నైజాము ప్రభుత్వ కాలములో సుమారు 20 సంవత్సరముల క్రితము ఒక కొత్త రైలు మార్గము, పెద్దపల్లి, జగిత్యాల, కోరుట్ల, కమ్మరిపెల్లి, ఆరుమూరునుండి నిజామాబాదుకు వేయతలపెట్టబడినది. ఆ మార్గము గురించి జగిత్యాల, కోరుట్ల, కమ్మరిపెల్లి, ఆరుమూరులలో రైలు మార్గము హద్దులను నిర్ణయిస్తూ సీమెంటుతో రాళ్లు కట్టినారు. అవి యిప్పటికిని కనబడుచున్నవి. ఆ రైలు మార్గము ఎందుకు వేయలేదో తెలియదు. ఆ రైలు మార్గము ప్లాను ఏమిఅయిందో అప్పటి నైజాము ప్రభుత్వమునాటి రికార్డులలో ఉండవచ్చును.

ముఖ్యంగా తెలంగాణలో, వరంగల్లు, నిజామాబాదు గొప్ప పెద్ద వ్యాపార కేంద్రములు. వీటిని రైలు మార్గముద్వారా కలపడము, వ్యాపారానికి, రాకపోకల సౌకర్యానికి అత్యధిక లాభదాయకము.

ఈ రైలు మార్గము వరంగల్లునుండి ప్రారంభించి, జమ్మికుంట, కరీము నగరము, జగిత్యాల, కోరుట్ల, కమ్మరిపెల్లి, ఆరుమూరుమీదుగానే నిజామాబాదుకు వేసినచో వరంగల్లు, కరీము నగరము, నిజామాబాదు జిల్లాలలోని సుమారు 6 లక్షల ప్రజలకు ఉపయోగపడగలదు. వ్యాపారము అభివృద్ధి చెందగలదు. ప్రజల ప్రయాణ ఖర్చులు తగ్గగలవు. దయచేసి ఆంధ్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి, ఈ రైలు మార్గము తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చగలరని కోరుతున్నాను.

ఇట్లు
బాస నారాయణ,
వర్లీ, బొంబాయి.

మంచిర్యాల కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసయిటీ

మంచిర్యాల, డిసెం 2

రాం నారాయణ బాల్‌కిషన్‌గారి భవనములో శ్రీ కాశీరాంఅధ్యక్షతలో స్థానిక కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసయిటీ సమావేశం జరిగినప్పుడు అధ్యక్షుడుగా శ్రీ యం. జనార్దనరెడ్డి, కార్యదర్శిగా శ్రీ కె.వి. రమణయ్య, కోశాధ్యక్షులుగా శ్రీ బిడ్జిలాల్ మల్ పాటి, సభ్యులుగా శ్రీ కాశీరామ్, వి. వెంకట్రావులను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సొసయిటీని రిజిష్ట్రీ చేయించుటకు వాటాదారులను చేర్పించుటకు ఈకమిటీ సభ్యులకు అధికారమివ్వబడినది.

గొప్ప వేలం అమ్మకం

గోషామహల్ లోని పైర్‌బిర్‌గెడ్‌కుఎదురుగా, కస్టెల్ మండీలో నెంబరు 42 నుంచి 55 వరకు గల 16 గదులు, పెద్ద పక్కాభవనం డిసెంబర్ 6 వ తేదీ ఆదివారం ఉదయం వేలం వేయబడును. 260 రూపాయలు అద్దె వస్తున్నది.

ది రీగల్ ఆక్షనర్స్
ఛత్తాబజార్
ఫోన్: 4660.

రెవిన్యూమంత్రి పర్యటన

రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి 1959 డిసెంబర్ 7 నుంచి 9వ తేదీవరకు నిజామాబాదు జిల్లాలో పర్యటిస్తారని లోగడ విడుదల చేయబడిన కార్యక్రమం రద్దు పరచబడింది.

శ్రీ రంగారెడ్డి 1959 డిసెంబర్ 9వ తేదీ ఉదయము 6 గంటలకు బయలుదేరి వరంగల్లువెళ్ళి అచ్చటి నుంచి ములుగుకు కూడా వెళ్ళి డిసెంబరు 4వ తేదీ రాత్రి హైద్రాబాదుకు తిరిగివస్తారు.

మంత్రిగారు తిరిగి డిసెంబర్ 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకుబయలుదేరి చింతపల్లి వెళ్ళి అచ్చటి నుంచి దేవరకొండకు కూడా వెళ్ళి అదేరోజు రాత్రి 10-30 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

వారు మళ్ళీ డిసెంబర్ 7వ తేదీ ఉదయం 8-30 గంటలకు బయలుదేరి నేరెడిమట్టు వెడతారు. అచ్చట సహకార సేద్యానికి ప్రారంభోత్సవము జరిపి అదేరోజు ఉదయం 10-30 గంటలకు నగరానికి తిరిగివస్తారు.

శాసన పరిషత్తుకు శ్రీ విశ్వనాథ రాజీనామా

హైద్రాబాదు, డిసెం 2

రాష్ట్ర శాసన పరిషత్తులోని నామినేటెడ్ సభ్యుడు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ నవంబర్ 27వ తేదీనుండి పరిషత్తు సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

డి. ఏ. కోర్సు పరీక్షా ఫలితాలు

ఉస్మానియా వైద్య కళాశాల, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలలో 1959 జూన్ జూలైలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ డి. ఏ. కోర్సు పరీక్షలో యీ క్రింద పేర్కొనబడిన అసిస్టెంటు సర్జన్లు అర్హులైనట్లు ప్రకటింపబడింది:-

రోల్ నెం:- 2. డా॥ కె. వి. ప్రసాదరావు 3. డా॥ ఎల్. నరహరి రావు.

తూర్పు పాకిస్తాన్‌నుండి వలస

కొద్దిగా అధికమైనట్లు వివరణ

న్యూఢిల్లీ, డిసెం 2

తూర్పు పాకిస్తాన్‌నుండి ఇండియాకు కాందిశీకుల రాక కొద్దిగా ఎక్కువైనట్లు విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె. ఎన్. హజారికా నేడు లోకసభలో వెల్లడించారు.

మే లో 539 మంది, జూన్‌లో 544 మంది, జూలైలో 537 మంది, ఆగస్టులో 716 మంది, సెప్టెంబరులో 500, అక్టోబరులో 665 మంది వలస వచ్చినట్లాయన వివరించారు. వీరంతా పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపురాలలో వలసవచ్చి స్థిరపడ్డారు.

భారత ప్రభుత్వం నిర్ణయించిన విధాన ప్రకారం 1958 ఏప్రిల్ నుండి ఇండియాకు వలసవచ్చిన కాందిశీకులకుఎట్టిపునరావాససహాయమూ లభించడంలేదు. అవసరమని తోచిన కేసులలో విచారించి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాత్కాలిక సహాయం కల్పించవచ్చు.

సూర్యాపేటతాలూకా. మార్పిడి

సూర్యాపేట తాలూకాను నల్గొండ జిల్లా భువనగిరి రెవెన్యూ డివిజను నుంచి తీసుచేసి 1959 నవంబరు 30 వ తేదీనుంచి నల్గొండ రెవిన్యూ డివిజనులో చేర్చడానికి ప్రభుత్వం ఆదేశించింది.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును గురించి దిగి మళ్ళీ నము లభించినందుకును, యోగ్యతను సంపాదించుకొనుటకు పేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చను, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పోలీసు కమీషనర్ కార్యాలయం హైద్రాబాదు

వేలం నోటీసు

మీర్‌చౌక్ ప్రాంతంలో పడగొట్టబడ్డ 15 పోలీసుభవనాలతాలూకు భవన సామగ్రి ఆ భవనములవద్దనే 6-12-1959 తేదీన వేలం చేయబడుతుంది. ఈ వేలంయొక్క షరతు ఏమిఉంటే వేలంపాటలో హెచ్చుపాట పాడి నెగ్గినవ్యక్తి ఆస్థలంనుంచి పడిన భవనాల తాలూకు కుప్పలను తొలగించి, స్థలాన్ని చదునుచేసి పోలీసు కమీషనర్ కుగాని లేకవారు పేర్కొన్న మరొక అధికారికి గాని 9-12-1959 తేదీ వరకల్లా అప్పగించవలెను.

ఇతర వివరాలను అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు, డివిజన్ 1, చార్మినార్ వారినుండి వారి కార్యాలయంలో తెలుసుకోవలెను.

వేలంపాటలోపాటపాడదలచుకున్న ప్రతివ్యక్తి రూ. 500ల ధరావతును ఈకార్యాలయపు ట్రెజరీలో డిపాజిటు చేయవలెను. వేలం పాటలో హెచ్చు పాట పాడి నెగ్గిన వ్యక్తి అతడు చేయవలసిన పనిని సక్రమంగా పూర్తిచేయడానికి హామీగా మరి రూ. 500 ల సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. వేలం అయిన తేదీ నుంచి రెండు రోజుల లోపల సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను.

పై షరతులలో ఏ ఒక్క షరతు ప్రకారమైనా పాటదారు వ్యవహరించకపోతే డిపాజిటు మొత్తాలను గోల్పోవుదురు.

(సం.) బి.యన్.కల్యాణరావు యం.ఎ. బి.యల్.
ఐ. పి. యస్.
పోలీసు కమీషనర్, హైద్రాబాదు.

వేలం ప్రకటన

మీర్ చౌక్ ప్రాంతంలో పడగొట్టబడ్డ 12 పోలీసు భవనాల తాలూకు భవన సామగ్రి ఆ భవనముల వద్దనే 6-12-1959 తేదీ ఉదయం 10 గం.లకు వేలం వేయబడుతుంది. ఈ వేలం యొక్క షరతు ఏమిటంటే వేలం పాటలో హెచ్చు పాట పాడి నెగ్గిన వ్యక్తి ఆ భవనాలను 14-12-1959 తేదీ లోపుగా పడగొట్టి, పడిన భవనాల తాలూకు కుప్పలను తొలగించి స్థలాన్ని చదునుచేసి పోలీసు కమీషనరుకుగానీ లేక వారు పేర్కొన్న మరొకరికిగాని 17-12-1959 వ తేదీ నాటికి అప్పగించవలెను. ఇతర వివరాలను అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ పోలీసు, డివిజన్ 1, చార్మినార్ వారి నుండి వారి కార్యాలయంలో తెలుసుకోవచ్చును.

వేలం పాటలో పాటపాడదలచుకున్న ప్రతి వ్యక్తి రూ. 500ల ధరావతును ఈ కార్యాలయపు ట్రెజరీలో డిపాజిటు చేయవలెను. వేలం పాటలో హెచ్చు పాటపాడి నెగ్గిన వ్యక్తి అతడు చేయవలసిన పనిని సక్రమంగా పూర్తిచేయడానికి హామీగా మరి రు. 500 ల సెక్యూరిటీ డిపాజిటు చెల్లించవలెను. వేలం అయిన తేదీలగాయకు రెండురోజుల లోపుగా సెక్యూరిటీ డిపాజిటు మొత్తాన్ని డిపాజిటు చేయవలెను. దీనిని చెల్లించకుండా పనిని ప్రారంభించకూడదు.

పై షరతులలో ఏ ఒక్క షరతు ప్రకారమైనా పాటదారు వ్యవహరించకపోతే డిపాజిటు మొత్తాలను కోల్పోవుదురు.

(సం.)
బి. యన్. కల్యాణరావు
ఎం.ఏ., బి.ఎల్., ఐ.పి.యస్.
పోలీసు కమీషనర్, హైద్రాబాదు.

వేల విక్రయ ప్రకటన

సమస్త జనులకు, కంట్రాక్టర్లకు తెలియజేయునదేమనగా 25-7-1955 ఫసలీనాటి 28 నెం॥ జరీదా ప్రకటనచేసిన నియమావళి ప్రకారము ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ డివిజన్ అటవీ శాఖలోని, కలప వగైరా అటవీ సంపదల సాంవత్సరిక వేల విక్రయములు 1959 డిసెంబర్ 7-8 వ తేదీలలో మధ్యాహ్నము 1 గం॥ నుండి నిర్మల్ డివిజన్ అటవీ శాఖ కార్యాలయములో జరుగును.

(సం.) యి. వేణుగోపాలరావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు నిర్మల్.

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయాపైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.